స్థాపితము 1926 రిజిస్టర్ నె. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 173 *** హైదరాబాద్ మంగళవారం 3-7-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

101639

జపాన్ ఎగువసభలో అధికారపక్షానికి మెజార్టీ

టోకియో, జూలై 2

జపాన్ ఎగువసభకు జరిగిన ఎన్నికలలో అధికారపక్షానికి అధిక మెజారిటీ వచ్చింది. కాగా ఈ ఎన్నికలలో 55 మిలియన్ల జపానీయులు పాల్గొన్నారు. నేడు వెల్లడైన ఈ ఫలితాలు ప్రభుత్వ ఆర్థిక పాశ్చాత్య రాజ్యాల అనుకూల విధానాన్ని బలపరుస్తున్నవి.

జపాన్ పార్లమెంటు ఎగువ సభలో 127 స్థానాలున్నాయి. వీటిలో ఇప్పటివరకు వెల్లడైన 74లో ప్రభుత్వపక్షం 50 ప్రతిపక్షమగు సోషలిస్టుపార్టీ 19 ఇతర పార్టీలు 5 స్థానాల గెలుచుకున్నవి.

మధురైలో టెక్స్‌టైల్ మిల్లులు

విద్యుచ్ఛక్తి కోతవల్ల కార్మికులకు నిరుద్యోగం

మద్రాస్, జూలై 2

పదిహేడువేల కార్మికులు పనిచేసే మధురైలోని కొమ్మిరి టెక్స్‌టైల్ మిల్లులు విద్యుచ్ఛక్తి కొరతవల్ల పనిచేయడములేదు. గత శుక్రవారమునుండి ఈ మిల్లుల కార్మికులు పని లేకుండా ఉన్నారు. దేశములోనల్లా పెద్ద మాలు పనిచేసే మిల్లగు మధురై మిల్లులోనే పదిహేను వేల కార్మికులు శాశ్వతికముగా నిరుద్యోగులైనారు. మీనాక్షి గ్రూపు మిల్లుల రెండు వేల కార్మికులపైగూడా విద్యుచ్ఛక్తి కోత ప్రభావము పడింది.

రాష్ట్రాభివృద్ధి సాధన బాధ్యత ప్రతి ఒక శాసన సభ్యునిది

భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనపై ఆందోళన బెదరింపులు తగవు

డా॥ రాయ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

రాష్ట్రపతితో సహా లక్షలాది ప్రజల అంతిమ శ్రద్ధాంజలి

కలకత్తా, జూలై 2

నిన్న మరణించిన పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డా॥ బి.సి. రాయ్ భౌతిక కాయానికి నేడు మధ్యాహ్నం కిషోర్ కాలాశ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

భౌతికకాయాన్ని ఎలెక్ట్రిక్ ఛేంబర్ లో ముంచుటకు ముందు నజాబత్ షాక్ పమూజ్ అధ్యక్షుడు తుది ప్రార్థనలు చేశాడు. ప్రార్థనానంతరం కళ్ళకు గీతాలు ఆలాపించబడినవి అంతకుముందు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గీత నుండి కొన్ని శ్లోకాలు చదివారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ మాధవ్ పద్మజా నాయుడు తుది శ్రద్ధాంజలి సమర్పించింది. రేడియో కళ్ళకత్తా ఎం.పి. ఎస్.ఎన్. రాయ్ అంత్యక్రియలను తిలకించిన బందువుల్లో కున్నారు. భౌతిక కాయం శ్మశాన వాటికలోకి తీసుకపోబడుచుండగా "వందేమాతరం" నినాదాలు మిన్నుముట్టాయి. సైనిక బ్యాండు మ్రోగింది.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, గవర్నర్ పద్మజా నాయుడు, కె. కృష్ణమీనన్, ప్రొ॥ హుమాయూన్ కబీర్, డి.కె.సేన్, విశ్వానంద కుమంగో తదితర కేంద్ర మంత్రులు, బిహార్ ముఖ్యమంత్రి బినోదానంద్ ఝా, పశ్చిమ బెంగాల్ మంత్రులు, పలువురు అధికార, అనధికారులు అంత్యక్రియలను తిలకించారు.

ఎలెక్ట్రిక్ శ్మశానవాటిక డా॥ రాయ్ వ్యయంగా కేటాయించిన 1 లక్ష రూపాయల వ్యయంతో ప్రారంభించారు. దాదాపు 20 లక్షల మంది క్షౌరకార్యం శ్మశానవాటికకు చేరకముందే అనటికి చేరారు అది గంగ ఒడ్డుపైనగూడ పలువురు తుదిదర్శనార్థం మూగారు.

భౌతికదేహాన్ని ఛేంబర్ లో మంచగానే పలువురు స్త్రీ పురుషులు దుఃఖముతో కూలిపోయారు. మృతదేహముతో కూడిన శకటము శ్మశాన వాటిక చేరగానే జాతీయ వాయిద్యపు గౌరవ మాచరంగా 89 రౌండ్లు శతఘ్నులు పేల్చబడ్డాయి.

శ్మశాన వాటికలో మృత దేహం ఎత్తబడినవేదికపై మంచబడిన తర్వాత చుట్టూ ఉంచబడిన పుష్పగుచ్ఛాల వల్ల ఆ ప్రాంతమంతా పూదోటగా తోచింది.

ఎలెక్ట్రిక్ ఛేంబర్ సమీపానకే దేశబంధు చిత్తరంజన్ దాస్ అంత్యక్రియలు కొన్నిసంవత్సరాల క్రితం జరుపబడ్డాయి.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, పద్మజా నాయుడు, నగరంలోని కేంద్ర మంత్రులు బిహార్ ముఖ్యమంత్రి ఝా 11.30 గంటలకే శ్మశాన వాటిక చేరారు.

భౌతికకాయం ఊరేగింపులో వెళ్లుచుండగా దారి కిరువైపుల లక్షలాది వ్యక్తులు మౌనముగా నిలుచుని ప్రియతమ వాయకుని తుది వ్యాయం దర్శించుకున్నారు. ప్రజలు ఉదయము నుండే శ్మశానవాటికచుట్టూ చేరుటకు మొదలుపెట్టారు. శ్మశాన వాటిక దగ్గర రాష్ట్రపతి తమ సందేశ ఉపన్యాసంలో డా॥ రాయ్ పేవలమ వ్యక్తిత్వాన్ని వర్ణించారు. "డా॥ రాయ్ అసంపూర్తిగా వదలిన పనులను మనము పూర్తిచేయాల్సివుంది. జాతి సేవకు డా॥ రాయ్ అంకితమయ్యారు. కలకత్తాలోను, బెంగాల్ లోను డా॥ రాయ్‌కు సంబంధంలేని సంస్థ లేదనియే చెప్పవచ్చు. డా॥ రాయ్ సర్వవిధాల నికెందినవాడని మనకు స్మరిస్తుంది. ఆయనమృతితో గొప్ప రాజకీయ వేత్తను, ఉత్సాహపూరిత కంఠాన్ని కోల్పోయాము- వారి ఆత్మకు శాంతి గలుగుగాత" అన్నారు రాష్ట్రపతి.

శ్మశానవాటికకు ఉదయం 6-40 గంటలకే అసెంబ్లీహాలుమండి భౌతిక కాయం అయలుదేరింది.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, గవర్నర్ పద్మజా నాయుడు, రక్షణ మంత్రి కృష్ణమీనన్ కేంద్ర మంత్రులు ఉదయమే అసెంబ్లీ హాలుకు వచ్చి శ్రద్ధాంజలి సమర్పించారు. నగరంలోని పలువురు పెద్దలు, ప్రజాసంస్థల ప్రతినిధులు కూడ పుష్పగుచ్ఛాలర్పించబడ్డాయి-

అసెంబ్లీహాలులో ప్రజలదర్శనార్థం భౌతికకాయం 12 గంటల పాటు వుంచబడింది ఉదయం ప్రార్థనలుతదితర కార్యక్రమాలుముగిసినతర్వాత పూరేగింపు ప్రారంభమైంది. అంతకుముందు సైన్యం వందనాన్నర్పించింది. సైన్యం, పోలీసు పూరేగింపులో పాల్గొన్నాయి. శవశకటంవెనకనే పలువురు అర్పించిన పుష్పగుచ్ఛాల శకటాలు, ఆతరువాత కారులు సాగుతీరింది. మొదటినుండియే వేలాది ప్రజలు పూరేగింపులో నడిచారు. దారిలో మరెందరో చేరారు. దారికిరువైపుల శవవాలు కిక్కిరిసిపోయాయి. పూరేగింపు రవీంద్ర భవనం, విశ్వవిద్యాలయముండునుండి పోవునపుడు దాదాపు 10 లక్షల మంది అనువున్నారు.

డా॥ రాయ్ 1942-44 వరకు కలకత్తా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నున్నాడు. మరణపర్యంతం పండితేతర వక్తయే. విశ్వవిద్యాలయం పట్టభద్రుడు గుచ్చం అర్పించబడింది పూరేగింపు విశ్వవిద్యాలయం నుండి కార్పొరేషన్ చేరింది. మూడు మైళ్ళ దారిని ఊరేగింపు 4 గంటలు పడినది కార్పొరేషన్ చేరుకున్నది. డా॥ రాయ్ గృహం దగ్గర కూడ ఊరేగింపు కొద్ది సేపుఆగింది. ఆ తర్వాత కాంగ్రెస్ భవనం ముందు మంది ఊరేగింపు పడినది. పి.సి.సి. వారు పుష్పగుచ్ఛం యిచటఅర్పించారు. మరెన్నో పుష్పగుచ్ఛాలుగూడ యిచట అర్పించబడ్డాయి. అక్కడి నుండి భౌతిక కాయం మధ్యాహ్నం వరకు శ్మశాన వాటిక చేరింది.

బొంబాయిలోని ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

బొంబాయి, జూలై 2

డాక్టర్ బి.సి. రాయ్ మృతికి సంతాప సూచకంగా ఇక్కడగల అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మహారాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్, విద్యా సంస్థలు మూసివేయబడినవి. ప్రభుత్వ కార్యాలయాలపైగల జాతీయ పతాకాలు అవనతం చేయబడినవి

కోలార్ బంగారు గనులు

క్రొత్తనిల్వలు కనుగొనబడినస్థితి

బెంగుళూర్, జూలై 2

కోలార్ బంగారుగనుల్లో ఒకటి రెండు స్థలాలలో క్రొత్త బంగారు నిల్వలు కనుగొనబడినవని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప తెలిపారు అయితే ఈ క్రొత్త నిల్వలు ఎంతో వీనిలో బంగారుపాలు ఎంత ఉన్నదో వీరు వెల్లడి చేయలేదు.

బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

శిస్తుహెచ్చింపు 17నుండి 40 శాతంకన్నా మించబోదు

హైదరాబాదు జూలై 2

రాష్ట్రాభివృద్ధి ప్రతి ఒక శాసనసభ్యుని బాధ్యత కలవనయే సభ్యుడు గూడా భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనపై ఆందోళన లేవదీస్తామని బెదరించడం భావ్యం కాదని నేడు రాష్ట్ర శాసన సభలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గత ఐదురోజులుగా 1962-63 సంవత్సర రాష్ట్రబడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి పైవిధంగా తెలిపారు. ఈ ఐదు రోజుల చర్చలో దాదాపు 65 గురు శాసన సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలకై ప్రవ్యాన్ని సమకూర్చవలసిన అవశ్యకత పైపెరుగుతూ వస్తే వాణిజ్య పంటల పన్నును, వర్తకాన్ని తొలగిస్తున్నది; అందువల్ల రైతులపై నిశ్చయంగా పెరిగే పన్నుభారము 17 శాతం నుండి 40 శాతము వరకు ఉంటుంది అని ఆర్థిక మంత్రి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం పాదించ వలసిన అభివృద్ధిగూర్చి సమీపమరుపాటుగా లేదని, "కామతమకాంక్షలనేమిటో ఎరుగుదుమని ప్రజాశాంతి లక్ష్యాలపాధనకు గట్టిగా కృషి చేస్తున్నా"మని అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి- అభివృద్ధి యేమి సాధించలేదని ఒక్కమాటలో కొట్టివేయడం న్యాయము కాదని వీరు వ్యవసాయము నీటిపారుదల విద్యుచ్ఛక్తి పరిశ్రమల రంగంలో నిర్వహించబడిన అభివృద్ధికార్యక్రమాలను సాధించబడిన ప్రగతిని ప్రస్తావించారు- వ్యవసాయోత్పత్తులు వివిధముగా పెరిగినవో వివరాలు ఇచ్చారు- 1930 - 31 లో మాత్రమే కొద్దిగా ఉత్పత్తి తగ్గిందని సరాసరులలోవర్షాలు లేకపోవడమే దీనికి కారణమని అందువల్ల పేర్కొన్న భూమి 31 లక్షల ఎకరాలకు తగ్గిందని లేకపోతే ఎకరానికి ఫలసాయం పెరిగిఉండేదన్నారు- ఇరిగేషన్ విద్యుచ్ఛక్తికై ప్రణాళికలో చేయబడిన కేటాయింపులగూర్చి ఆంధ్ర ప్రదేశ్‌ను మద్రాస్ రాష్ట్రాన్నిపోల్చి వీరులేదన్నారు- ఒక్కొక్క రాష్ట్రం తన ప్రాధాన్యక్రమాన్ని అనుసరించి ప్రణాళికలో డబ్బు కేటాయింపుతుందని చెప్పారు-

ఇప్పటివరకు ఇరిగేషన్ స్కీములకై ఖర్చు చేసిన మొత్తం రు. 155కోట్లలో ఒక్క నాగార్జునసాగర్ పైన రు- 50 కోట్లు ఖర్చు చేయబడినవన్నారు- బ్రహ్మానందరెడ్డి- మూడవ ప్రణాళికలో ఈ ప్రాజెక్టుకై రు- 45 కోట్లు ప్రత్యేకించబడినాయని ఈ మొత్తము రు- 50 కోట్లకు పెంచబడవచ్చునన్నారు-

విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో గూడా రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేయడము లేదు- నెల్లూరు థర్మల్ పవర్ స్కీము (81 మెగావాట్లు) తుంగభద్రప్రాజెక్టు (86 మెగావాట్లు) ఎగువ సీలేరు (120 మెగావాట్లు), కొత్తగూడెం (120 మెగావాట్లు) రామగుండం (67 మెగావాట్లు) ప్రాజెక్టులపై పని జరుగుతున్నది-

పారిశ్రామిక విద్యారంగాలలోను బలమైనభూమి పంపకములోను జరుగుతున్నకృషిని పరిశ్రమల మంత్రి వివరించారు.

తొలుత స్వతంత్రపార్టీ నాయకుడు జి- లచ్చన్న బడ్జెట్టుపై చర్చలో పాల్గొంటూ పరిపాలనలో అవినీతి ఆక్రమ పక్షపాతాన్ని తొలగించేందుకు సమర్థవంతమైన చర్య తీసుకోవాలని కోరారు. విద్యా మరియు ఉద్యోగాలలో వెనుకబడిన తరగతులవారికి ఇచ్చిన రిజర్వేషన్‌లను ఇతరులకార్యాలను సరిగా అమలు జరుపలేదన్నారు- పరిపాలిత పథకాలు ఎన్ని అమలు జరిగినా విరుద్యోగం పెరుగుతున్నదని గ్రామాలలో ఇంకా మంచినీటివసతుల సమస్య తీవ్రంగానే ఉన్నదన్నారు-

కె- ఏటులరెడ్డి (కాం) మొదటి రెండుప్రణాళికలు గ్రామీణప్రాంతాల వాసికన్నా పట్టణ వాసులకు వ్యవసాయేతరులకు లాభాన్ని చేకూర్చాయని అన్నారు- శ్రీ కృష్ణ [కాం] బడ్జెట్‌ను అభ్యుదయకరంగా విప్లవాత్మకముగా మార్చాలని దుబారావ్యయాన్ని నిరోధించాలని పేదల అందరికి సమంగా పంపకమయ్యేలా చూడాలనిరోశారు- కుటుంబ నియంత్రణ పథకాన్ని రద్దు చేయాలని ఈ పని ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పుడే చేస్తే వాగార్డునసాగర్ ప్రాజెక్టు ప్రథమదశ ఇప్పటివరకు పూర్తయ్యేదన్నారు-

ఆర్.టి.సి. సర్వీసుల అభివృద్ధికి హామీ

శాసన సభలో రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

హైదరాబాదు, జూలై 2

బస్సు సర్వీసుల సమర్థతను హెచ్చించడానికి స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సాయశక్తులా కృషిచేస్తున్నదని రాష్ట్ర కార్మిక రవాణా గ్రామాభివృద్ధి మంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి శాసనసభలో నేడు వివరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (జన) ప్రతిపాదించిన ప్రతిపాదనపై మాట్లాడుతూ శ్రీ గురుమూర్తి పైవిధముగా తెలిపారు శ్రీగోపాలకృష్ణయ్య గుంటూరు జిల్లాలో రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సర్వీస్‌ల పరిస్థితి అధ్వాన్నంగా ప్రయాణికులకుఅసౌకర్యంగా ఉన్నదన్నారు. ఈ పరిస్థితి బస్సు రూట్ల జాతీయీకరణకు ప్రజలలో వ్యతిరేకాభిప్రాయాన్ని సృష్టించగలదన్నారు

రవాణామంత్రి సమాధానమిస్తూ గుంటూరు పట్టణం మరియు మరో రెండు రూట్లుమినహాయిస్తే ఆజిల్లాలో బస్సురవాణా జాతీయీకరణ తుదివరకు ఫిబ్రవరిలోనే పూర్తి అయిందని ఈ జిల్లాలో ప్రయాణీకుల అవసరాలకు 281 బస్సుల నడుపగా ఆర్.టి.సి 276 బస్సుల నడుపుతున్నదని వివరించారు.

బస్సులు ఆలస్యంగా నడవడం కొన్ని ట్రిప్పుల బస్సులు రద్దుపోయినందువల్ల రద్దుచేయడం, రోడ్లుసరిగాలేకపోవడం వల్ల నేరుగుతున్నదనిఆర్.టి.సి సిబ్బంది బస్సుల సమాలంలో నడుపలేకపోవడానికి ఇవే కారణాలని ఒకొక్కవుడు బస్సులనడపే సిబ్బంది ఆలస్యంగా రావడం లేక సెలవుపెట్టడం గూడా జరుగుతుంటుందని మంత్రి శ్రీగురుమూర్తి వివరించారు ఐనా కొద్ది ట్రిప్పులు మాత్రమే రద్దుచేయబడినాయని ఆర్.టి.సి. సర్వీసుల సమర్థతను హెచ్చించడానికి సాయశక్తులా కృషి చేస్తున్నదని తెలిపారు

లండన్‌కు మురార్జీదేశాయి రాక

లండన్, జూలై 2

భారత ఆర్థికమంత్రి మురార్జీ దేశాయి నేడు లండన్‌కు చేరుకున్నారు- ఇక్కడ వీరు మూడు రోజులుండి బ్రిటన్ ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో చేరడము ఆనందకరముగా ఉత్పన్నమయ్యే సమస్యలు బ్రిటిష్ ప్రభుత్వముతో చర్చిస్తారు-

శ్రీ దేశాయి బ్రిటిష్ మంత్రి మండలితో భారత విదేశీమారకము సమస్యలు గూడా చర్చిస్తారు-

ఇసుకలు రువ్వడంవల్ల గాయాలు

కలకత్తా, జూలై 2

రాన్ బిహార్ ఎవెన్యూ బంగ్లాక్ సమీపంలో నేటి మధ్యాహ్నం జరిగిన సంఘటనలో కొద్దిమంది పోలీసులతో పాటుకొందరు ప్రజలుగాయాలుతగిలినవి. ఇసుకరాళ్ళు విపరీతంవల్ల గాయపడిన ఆయనను ఆస్పత్రిలో చేర్చబడినారు. డాక్టర్ రాయ్ భౌతిక కాయాన్ని శ్మశాన వాటికకు తీసుకోవెళ్ళే సందర్భంలో పోలీసులు మార్గాన్ని ఏర్పరుస్తుండగా కొందరు వారిపై ఇసుక పెల్లలు రువ్వడంవల్ల వీరు గాయపడినారు. ఈ సందర్భంలో ఎట్టి అరెస్టులు జరుగలేదు.

ఇండియాకు యథా ప్రకారంగా ఆర్థిక సాయం

యు.ఎస్. రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ వివరణ

హైదరాబాద్, జూలై 2

భారతదేశంలోని యు.ఎస్. రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. రేపు వీరు ఇక్కడికి ముప్పదిమైళ్ళ దూరములోగల నర్సాపూర్ కాలూకా కేంద్రంలో వేరే సంస్థ సహాయంతో అమలుజరుపబడు పాఠశాల కాలుర మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ప్రారంభోత్సవము చేస్తారు.

యు.ఎస్. ఎయిర్ ఫోర్స్ విమానములో ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ తన పత్నీమణి ఇద్దరకుమారులతో ఇక్కడికి వచ్చారు. వీరికి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి.వి.జి. రాజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.పి.పాయ్, విద్యాశాఖ కార్యదర్శి ఎల్-ఎన్- గుప్త హైదరాబాద్ నగర మేయర్ రామమూర్తి నాయుడు, నర్సాపూర్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీజగన్నాథరావు స్వాగతం చెప్పారు.

ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ నేడు గవర్నర్‌ను కలిశారు- రేపు ముఖ్యమంత్రిని కలువగలరు-

ఇండియాకు యథాప్రకారంగా సహాయం

భారతదేశానికి సహాయపడుమని "ఎయిడ్ ఇండియా కాన్సోర్టియమ్" దేశాల కోరడాన్ని యు.ఎస్ పెడ్ స్టేట్సు మానుకున్నదన్న వార్తలు సరికావని, యు.ఎస్ పెడ్ స్టేట్సు భారత దేశానికి పూర్వంవలెనే సహాయపడుతూనాన్ పడుతున్నదని భారత దేశంలోని యు.ఎస్. రాయబారి గాల్‌బ్రైత్ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలిపారు.

రష్యానుండి భారతదేశం మిగ్ విమానాల కొనుగోలులో యు.ఎస్ పెడ్ స్టేట్సు భారతదేశానికి ఇచ్చే సహాయం పై ఎట్టి ప్రభావం పడుతుందన్న ప్రశ్నపై గాల్‌బ్రైత్ వ్యాఖ్యానించ నిరాకరించారు. భారత మూడవ పంచవర్ష ప్రణాళికకు యు.ఎస్. సహాయం యథాప్రకారం లభ్యం కాగలదని అమెరికా ఇచ్చే సహాయానికి ఎట్టి రాజకీయ షరతులు లేవని చెప్పారు.

భారతదేశం కమ్యూనిజం వైపు మొగ్గుతుందని యు.ఎస్. ప్రజలు భావించడంలేదని ఇటీవల జనరల్ ఎన్నికలు ఇండియా కమ్యూనిజాన్ని తోడడంలేదని రుజువుచేశాయన్నారు.

రు. 250 కోట్ల మేరకు క్రొత్త ఋణాలు

సేకరణకు భారత ప్రభుత్వం పూనిక

న్యూఢిల్లీ, జూలై 2

రు- 250 కోట్ల మేరకు భారత ప్రభుత్వం మూడు ఋణాల సేకరిస్తున్నట్లు నేడు ప్రకటించింది- యివి వరుసగా మరియు జాతీయ బాండ్ల మార్పిడి పద్ధతిలో సేకరింపబడుతవి- వాని వివరాలు యివి:-

1- ప్రస్తుతపు మూడుముప్పావు శాతం జాతీయ ప్లాను బాండ్లు ఐదవ వరుసవి 1968 మే 12 వ తేదీ వరకు చెల్లించవలసినవి-

2- వాలుగుశాతం అప్పు బాండ్లు 1972 ఆగస్టు ఒకటివరకు చెల్లింపవలసినవి.

3- వాలుగున్నర శాతం అప్పు బాండ్లు 1965 జూలై 12 వరకుచెల్లింపవలసినవి-

కాంగ్రెస్ ప్రజాస్వామ్య విరుద్ధచర్యలు

జనసంఘ కార్యదర్శి శ్రీ జ్యోషి విమర్శ

హైదరాబాద్, జూలై 2

ఎన్నికలలో ఓడిపోయిన అభ్యర్థుల దొడ్డిమార్గాన శాసన సభల్లోకి తేవడానికి కాంగ్రెసు ప్రజాస్వామిక సూత్రాలనన్నింటిని తుంగమడుగులో త్రొక్కివేసిందని భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావుజోషి ఇక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు-

శ్రీ నిజలింగప్ప మైసూర్ శాసన సభకు ఎన్నికవడము ఇందుకొక దృష్టాంతమని తొలుత జనరల్ ఎన్నికలలో నిజలింగప్ప ఓడగొట్టబడగా మరొక కాంగ్రెసు ఎం-ఎల్-ఎ-తో రాజీనామా ఇప్పించి అతన్ని శాసన మండలికి ఎన్నిక చేయిస్తామని వాగ్దానముచేసి మైసూర్ శాసన సభకు ఈతను ఎన్నుకోబడినాడని శ్రీజోషి చెప్పారు. నిజలింగప్పకు పోటీగా అనియోజకవర్గమునుండి వామిసేషన్ లు దాఖల్ చేసిన వారంతా ఉపసంహరించుకొనడం అతని ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినటుల ప్రకటించబడటం అంతా ఆశ్చర్యకరమన్నారు-

కాంగ్రెసు రెండుపార్టులు ఎన్నికలలో ఓడిన వ్యక్తిని తిరిగి యు-పి-లో ముఖ్యమంత్రిగా చేసిందని ఆతమ శాసనసభకుగాని శాసన మండలికిగాని ఎన్నుకోబడలేదని ఎగువసభకు నామినేట్ చేయబడినవాడని పంజాబ్ శాసన సభలోగల కాంగ్రెసు ఎం- ఎల్- ఏ-లలో ప్రతి ముగ్గురిలో ఒకరు కొప్పుర మంత్రిని ఇట్టి రెడుపనుల కాంగ్రెసు చేస్తున్నదని శ్రీ జోషి విమర్శించారు- పన్నుల పెంచడము రైతులకిచ్చిన పెంచడము బదులు కేంద్రములోను రాష్ట్రాలలోను మంత్రుల సంఖ్యను తగ్గించాలని రాజకీయ వ్యయాన్ని మార్చాలని టి- టి- కృష్ణమాచారిని పోర్టుఫోలియోలేని మంత్రిగా చేయడం పరిశీలకులని పోర్టుఫోలియో లేకపోవుట మంత్రిపదవి ఎందుకిచ్చాలని ప్రశ్నించారు వీరు.

పశ్చిమ బెంగాల్‌కు క్రొత్త నాయకత్వం?

జూలై 9లోగా నూతన మంత్రివర్గ నిర్మాణం సంభవం

కలకత్తా, జూలై 2

డాక్టరు బి. సి. రాయ్ మృతివల్ల పశ్చిమ బెంగాల్ ప్రస్తుత మంత్రి వర్గముపై ఎట్టి ప్రభావమూ పడబోదని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ క్రొత్త నాయకుని ఎన్నిక వరకు ఈ మంత్రి వర్గము కొనసాగగలదని తెలుస్తున్నది.

అధికారవర్గాల కథనాన్ని అనుసరించి పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ నాయకుడు పి. సి. సేన్ శాశ్వతికముగా ముఖ్యమంత్రి బాధ్యతల స్వీకరించవచ్చును. డాక్టరు రాయ్ ఇప్పటి వరకు నిర్వహించిన పోర్టుఫోలియోలు మిగతా మంత్రులమధ్య పంచబడుతవి.

క్రొత్త నాయకుడు ఎన్నిక కాగానే ఇప్పటి మంత్రివర్గము రాజీనామా ఇస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ రాయ్ మృతికి ఆచరింపబడుతున్న సంతాప వారం పూర్తికాకముందే క్రొత్త నాయకుని ఎన్నికమాత్రం సంభవంకాదు-

పశ్చిమ బెంగాల్ శాసనసభ బడ్జెట్ సమావేశం జూలై 9 న మరియు శాసన మండలి సమావేశం జూలై 10వ తేదీన ప్రారంభమవుతవి- ఆలోగా క్రొత్త మంత్రివర్గం ఏర్పడగలదని అశింపవచ్చును-

బొంబాయిలో ప్రదర్శనలు

రైల్వేరేట్ల హెచ్చింపు నిరసనగా

బొంబాయి, జులై 2

రైల్వేఛార్జీలు నేటినుండి హెచ్చింపబడినందుకు లెఫ్టిస్టు రైటిస్టు పార్టీలో నిన్న ఇక్కడ నిరసన ప్రదర్శనలు జరిపినవి-

స్వతంత్రపార్టీ జనసంఘ కార్యకర్తలు వందలాదిగా ముఖ్యరైల్వేస్టేషన్ల వద్ద ప్లాకార్డుల ధరించి రైల్వే రేట్ల హెచ్చింపునకు వ్యతిరేకముగా నినాదాలుచేస్తూ ప్రదర్శనల జరిపారు- కమ్యూనిస్టు పార్టీ సంయుక్త మహారాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్లు రైల్వే స్టేషన్ల ఆవరణలజరిపి రైల్వే ఛార్జీల హెచ్చింపునకు ఆక్షేపణల తెలిపాయి-

భూమిశిస్తు హెచ్చింపు బిల్లు

ముఖ్యమంత్రి సమర్థన

వరంగల్, జులై 2

ప్రస్తుతం శాసనసభ ముందుగల భూమిశిస్తు హెచ్చింపు బిల్లును ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ సమర్థించారు-

వరంగల్ జిల్లా పరిషత్తు భవనానికి శంకుస్థాపనచేస్తూ వీరు మూడవ ప్రణాళిక పథకాలకయిఆదనపుపన్నులు అవసరమన్న అంశాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. ప్రజాస్వామికవ్యవస్థలో పన్నులు ప్రణాళికా పథకాలకు ఆర్థిక వనరుల చేకూర్చేవని ఈ బిల్లు సెలక్టు కమిటీ ముందున్నందున దీనిలో తగునర్దుబాట్లు చేయవచ్చన్నారు- ఈబిల్లు ప్రజల సంక్షేమానికేనని చెప్పారు-

మూడు నెలలలో 590 మంది పాకిస్తానీలు

అక్రమంగా భారతదేశంలో ప్రవేశించగా తిరిగి పంపివేయబడ్డారట

కరీంగంజ్, జులై 2

ఏప్రిల్, మే, జూన్ నెలలలో మొహిషాసన్ సరిహద్దుగుండా 590 మంది పాకిస్తానీయులను పాకిస్తాన్‌కు త్రిప్పివంపుట జరిగిందనిఆధికారికవర్గాలు తెలిసింది. తూర్పు పాకిస్తాన్‌లో యీ మధ్య జరిగిన సంఘటనల తరువాత అదే సరిహద్దుగుండా దాదాపు 87 గురు హిందువులు భారతదేశానికి వచ్చారు.

భారతీయ పాస్‌పోర్టు నిబంధనల క్రింద జైలు శిక్షలనుభవించిన తర్వాత గతమాసం 47 గురు పాకిస్తానీయులు పాకిస్తాన్‌కు పంపివేయబడ్డారు.

రైల్వేఛార్జీల హెచ్చింపునకు దేశమంతటా నిరసన ప్రదర్శనలు

బొంబాయి జులై 2

రైల్వేఛార్జీ హెచ్చింపు అమలులోకి తేబడిన నిన్న దేశం పలుప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. పోలీసు దాదాపు 600 మందిని అరెస్టు చేసి తర్వాత విడిచి పెట్టింది.

కమ్యూనిస్టు పార్టీ, జనసంఘము, స్వతంత్ర పార్టీలు నిర్వహించినరైల్వే ఛార్జీల హెచ్చింపు నిరసన ప్రదర్శనలు అన్నిచోట్ల ప్రశాంతంగానే జరిగినవి.

సిమెంట్ ఫ్యాక్టరీ బాయిలర్ ప్రేలుడు

9 మందికి గాయాలు

విజయవాడ, జులై 2

ఇక్కడ గత శుక్రవారం సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ ప్రేలుడువల్ల 9 మందికి గాయాలుతగాయి. వీరిలో ఐదుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి-గాయపడినవారిలో ఏడుగురు ఆస్పత్రిలో చేర్చబడినారు-

తీవ్రమైన గాయాలకు లోనయిన ఐదుగురు గుంటూరు ఆస్పత్రికి పంపబడినారు-వీరిలో ఇద్దరు కోలుకుంటున్నారు-

మార్మగోవా రేవు కార్మికుల సమ్మె

పాంజిం, జులై 2

మార్మగోవా రేవుకు చెందినకార్మికులు దాదాపు 4 వేలమంది మొన్న సమ్మె జరిపారు. వర్కింగు పరిస్థితులను మెరుగు పరచాలని అభ్యర్థిస్తూ యీ సమ్మె చేయబడింది.

టికెట్లులేని ప్రయాణోద్యమం

అహమదాబాదు, జులై 2

రైల్వే ఛార్జీలకు నిరసనగా అహమదాబాదు కమ్యూనిస్టు పార్టీ శాఖ టికెట్లులేని ప్రయాణోద్యమాన్ని నిర్వహించింది. 5 గురు కమ్యూనిస్టు కార్యకర్తలు పశ్చిమరైల్వేపై టికెట్లు లేకుండా ప్రయాణించగా సబర్బతి రైల్వేస్టేషనులో అరెస్టుచేయబడారు.

శుభకృత్ సం॥ ఆషాఢ శు॥ విదియ పూర్తి పునర్వసు వ 1-3 రా వ 9-36 మొ: 11-18 వరకు (శాలివాహన శకము: 12-4-1884) 8-7-1962 మంగళవారము

"పాణి యుపస్థం బుదరము పాణి యనంగ మూయ రానివాకిళ్లివి గ్వాణులకు పేని బుధుఁడుపురాణపురుగ రక్షకై తిరంబుగ మూయున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 జులై 1962

మంగళ వారము

కీర్తిశేషులైన ఇద్దరు మహా పురుషులు

—0—

డాక్టరు బి.సి. రాయ్, పురుషోత్తమ్ దాస్ టాండన్ గార్లు యిరువురు ఒకే రోజు వరలోకగతులైనారు. ఇందువలనసమస్త భారతదేశానికి అత్యంత విచారము కలిగినది. ఈ ఉభయులు గడచినతరానికి చెందిన పెద్దలు. క్రమక్రమముగా ఆ తరానికి చెందిన మహనీయులు ఒకరి తరువాత ఒకరు మనలను విడచి వెళ్ళుచున్నారు. ఒక్కమారు ఆ తరానికి చెందిన మహాపురుషులను తలచుకొన్నప్పుడు తిరిగి అంతటివారిని మనము చూడగలుగుదుమా యను ప్రశ్న ఉత్పన్నమగుచున్నది. వారందరును దిగ్దంతులైన మహా నాయకులు. ఆయుగము గడచిపోయిందే మో యని తోచుచున్నది. ఉదారచరితులైన వారి జీవితాలు భారతీయులకు సర్వదా మార్గదర్శకములు కావలసియున్నవి.

డాక్టరు బిధన్ చంద్ర రాయ్ గారు కలకత్తాలో తమ యెనుబది యొకటవ జన్మదినోత్సవము నాడు అస్తమించినారు. స్వయముగా రాష్ట్రపతి రాధాకృష్ణ గారు యీ జన్మదినోత్సవమందు పాల్గొనవలెనని అక్కడికి వెళ్ళియుండిరి. కలకత్తాదేరిన వెంటనే రాష్ట్రపతి వారి భవనమున కేగి కుశలప్రశ్నల గావించిరి. వారి ఆరోగ్యము కుదుటబడినదని భావించబడెను. కాని ఇంత త్వరగా యిట్లు జరుగునని యెవరును ఊహించి యుండలేదు. జన్మదినోత్సవ సభలో పాల్గొనవలసిన రాష్ట్రపతి సంతాపసభలో పాల్గొనవలసి వచ్చినది. ప్రకృతి వైపరీత్యమునకు యిది యొక నిదర్శనము. డాక్టరు రాయ్ గారు బెంగాల్ రాష్ట్రమునకే గాక సమస్త దేశానికి గూడ నాయకులుగా నుండిరి. స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ, చిత్తరంజన్ దాస్ ప్రభృతులకు వారు సమకాలికులై యుండిరి. గాంధీజీ మోతీలాల్ ప్రభృతులైన నాయకులందరికిని వారుఆప్తులై వైద్యులై యుండిరి. మన దేశ నాయకులకు ఒక మహావైద్యుని చికిత్సా సదుపాయము ఇకముందు లభించదు. తీవ్ర రాజకీయాలలో నిమగ్నమై యున్నప్పటికిని వారికి మిక్కిలి ప్రియతమమైన వైద్యవిద్యను యెన్నడును వారు వదలి పెట్టలేదు. చివరవరకును వైద్య శాస్త్రములో పరిశోధనలకొరకు వారు కొంత సమయమును వినియోగించు చుండెడివారు. మన దేశ వైద్యులలో వారిది అద్వితీయమైన స్థానము. దేశ నాయకులలో వారిది నిరుపమానమైన వ్యక్తిత్వము. చిత్తరంజన్ దాస్, సుభాష్ చంద్రబోస్ వంటి దిగ్దంతులందరును వారి నాయకత్వమును శిరసావహించిరి. రాజకీయాలైనను, వైద్యమైనను వారి ఆశయమొక్కటే; అదియే మానవసేవ.

బాబు పురుషోత్తమ దాస్ టాండన్ గారు రాజర్షిగాని ప్రఖ్యాతిగాంచిన గొప్ప వ్యక్తి. డాక్టర్ రాయ్ గారు వైద్యరంగము నభిమానించినచో టాండన్ గారు విద్యారంగమును అభిమానించిరి. హిందీ భాషా వ్యాప్తి వారికి మిక్కిలి ప్రియమైన ఉద్యమముగా నుండెడిది. నియమపాలనయందు, క్రమశిక్షణలోను వారినిమించినవ్యక్తి మనదేశమునలేరని చెప్పవచ్చును. కర్తవ్య నిర్వహణలో స్వజనము, పరజనము అను విచక్షణను వారు పాటించలేదు. ఉత్తరప్రదేశ్ శాసనసభాధ్యక్షుడుగా వారికీర్తి అజరామరముగా నుండగలదు. స్వర్గీయ గోవిందవల్లభపంత్‌వంటి సమర్థులైన నాయకులకు పురుషోత్తమదాస్ టాండన్ గారి సహాయ, సహకారములు అవసరమై యుండెనని ఉత్తరప్రదేశ్ రాజకీయాలను పరిశీలించిన వారందరికిని తెలిసిన సత్యము.

రాయ్, టాండన్ గార్లిరువురును భారతరత్న బిరుద భూషితులు; ఉభయులుదేశస్వాతంత్ర్య సముపార్జనలో అగ్రేసరులుగా నిల్చిన త్యాగమూర్తులు; రాజకీయ రంగమున మాత్రమే గాక విజ్ఞానరంగమున గూడ చరిత్రాత్మకమైన కృషిని గావించిన మేధావులు. ఈ ఉభయుల అస్తమయము వలన దేశానికి గలిగిన లోటు సాధారణముగా తీరునట్టిది గాదు. ఈనాటి తరానికి చెందిన దేశనాయకులకు డాక్టర్ రాయ్, పురుషోత్తమ దాస్ టాండన్ గార్ల జీవితాలుసరియైన దారినిచూపించగలవిగానున్నవి.

భగవంతుడు యీ ఉభయుల ఆత్మలకు శాంతి ని ప్రసాదించవలెనని మా ప్రార్థన.

డా. బి. సి. రాయ్ మృతికిసంతాప ప్రకటన

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిచే

హైదరాబాద్, జులై 2

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యిలా ప్రకటన చేస్తున్నారు:

భారతదేశానికి చెందిన దేశభక్తులు, నాయకోత్తములు యిరువురు మహర్షి టాండన్, డాక్టర్ బి.సి. రాయ్ ఒకరోజున నిన్నను మనలనువీడి స్వర్గస్థులగుటవల్ల భారతీయు లెల్లరు దుఃఖమున మునిగియుండిరి. యిరువురును కురువృద్ధులు. భారత స్వరాజ్య సంరంభమున అన్ని ఘట్టములలోను పాల్గొన్న యోధులు. నవభారతనిర్మాతలు, మహాత్యాగ ధనులు, ఒకరు కాంగ్రెసు అధ్యక్షులు, మరొకరు చిరకాలం కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు. ప్రజాసేవేమమ చూరగొన్న నాయకులు, వీరిస్థానములు భర్తీఅగుట కల్ల. ఆంధ్రప్రదేశ్ తరపునను, నాతరపునను వారికి జోహార్లను అర్పించుచూ వారి ఆత్మకు శాంతి కలుగవలెనని భగవంతుని ప్రార్థించుచు వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయుచున్నాను.

ఉస్మానియా ఇంజనీరింగ్‌కు సంబంధించిన 5 యేండ్లయింటిగ్రేటెడ్ కోర్సులో ప్రవేశించగోరు విద్యార్థి అభ్యర్థులకు యీ క్రింది సూచనలు యివ్వబడినవి: నికింద్రాబాదు హాయి ద్రాబాదుకు చెందిన విద్యార్థులు యీ నెల 8 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 4 గంటలవరకు, జిల్లాలకు చెందిన విద్యార్థులు యీ నెల 6, 8 తేదీలలో అదే సమయంలో వారి వారి డిపాజిట్లు చెల్లించి ఒరిజినల్ సర్టిఫికెట్లను సరిచూచుకోవాలని సూచనల్లో తెలుపబడినది.

ంగటో (నిక్కరు) లోని నేతపనివారి నేర్పరితనాన్ని శ్రీగాల్ బ్రేక్ మెచ్చుకుంటున్నారు.

డా॥ రాయ్, టాండన్ మృతికి శాసనసభ సంతాపం

ఒకే దినం మరణించిన యిరువురు మహానాయకులకు పలువురి జోహార్లు

హైదరాబాద్, జులై 2

నిన్న మరణించిన కలకత్తా ముఖ్యమంత్రి డా॥ బి.సి.రాయ్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమ దాస్ టాండన్ మృతికి సంతాపసూచకంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఒక గంటపాటు వాయిదా వేయబడింది.

ఇద్దరి మృతికి సంతాప తీర్మానాల నామోదించిన తర్వాత సభ్యులు రెండు నిమిషాలు మౌనంగా నిలుచుని శ్రద్ధాంజలి ఘటించారు.

నేడు శాసనసభ సమావేశం కాగానే సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి డా॥ రాయ్, టాండన్ మృతి విషాద వార్తలను తెలుపుతూ సభానాయకుడు రెండు తీర్మానాలను ప్రవేశపెడతానని ఆ తర్వాత గంటపాటు సభ వాయిదా వేయబడుతుందని చెప్పారు.

సభానాయకుడు శ్రీ సంజీవరెడ్డి తీర్మానాలను ప్రతిపాదిస్తూ నిన్నటి దినం భారతదేశానికి దురదృష్ట దినమన్నారు. దేశస్వాతంత్ర్య పోరాటంలోను, జాతిసేవలోను ప్రముఖపాత్ర వహించిన యిద్దరు యోధాగ్రేసరులను జాతికోల్పోయింది. డా॥ రాయ్ 81 వ జన్మదినోత్సవం జరుపబడనున్న నిన్ననే వారు మృతించుట యింకా విషాదాన్ని కలిగించింది. రాజకీయ నాయకుల్లో డా॥ రాయ్ ప్రముఖుడు. స్వాతంత్ర్యానంతరం పశ్చిమ బెంగాల్‌లో శాంతి పరిరక్షణకు డా॥ రాయ్ తీసుకున్న చర్యలను భారత ప్రజలు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు యెప్పుడూ మరువలేరు. ప్రజలుఉద్రేకపూరితులుగా నున్నపుడు బెంగాలులో శాంతిని నెలకొల్పుట అసామాన్యమైన పనియే. డా॥ రాయ్ హిందూ, మహమ్మదీయుల అభిమానాన్ని చూరగొన్నారు కనుకనే శాంతిని సాధించగలిగారు" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

"దేశానికి ప్రధాన సమస్యలు ఎదురైనపుడు డా॥ రాయ్ సలహా తప్పని సరిగా తీసుకోబడేది. డా॥ రాయ్ జాతీయ డాక్టరు కూడ. ఏ జాతీయ నాయకుడు అస్వస్థుడైనా ఆయన సలహా తీసుకోబడేది."

"పురుషోత్తమదాస్ టాండన్ మహర్షితుల్యుడు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆయన రాజీనామానిచ్చినపుడు అలా చేయవద్దని యెందరో స్నేహితులు ఒత్తిడిచేయగా కాంగ్రెస్ సంస్థను పవిత్ర మొనర్చుటకే అలా చేయుచున్నానన్నారు."

పైనాయకులిద్దరు సంపూర్ణంగా జీవించారని ముఖ్యమంత్రి అన్నారు.

కమ్యూనిస్టు ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీటి. నాగిరెడ్డి మాట్లాడుచూ డా॥ రాయ్, టాండన్ స్వాతంత్ర్యోద్యమంలో, జాతిసేవలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. మనవాయకులు ఒకరొకరే మనలను విడచి వెళ్తున్నారు, ఈనాయకులకొరతను తీర్చుట దుష్కరమే అన్నారు శ్రీ నాగిరెడ్డి.

1948 లో బెంగాల్ లో కాటక పరిస్థితి యేర్పడినపుడు మత కల్లోలాలు తలెత్తకుండా డా॥ రాయ్ ప్రముఖ పాత్ర వహించాడని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె.వి. నారాయణరెడ్డి డా॥ రాయ్ ఒక సంస్థాతుల్యుడని, జాతీయ సమైక్యతకు టాండన్ మిక్కిలి సహాయపడ్డాడని అభివర్ణించాడు.

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుచూ టాండన్, రాయ్ మృతివల్ల దేశంయిద్దరుప్రముఖ నాయకులకోల్పోయిందన్నారు. డా॥ రాయ్ శాంతి నిర్మాత అని తెన్నేటి వర్ణించాడు.

వర్తమానతరానికి డా॥ రాయ్, టాండన్ జీవితాలు మార్గదర్శకమై నట్టివని శ్రీ సి.డి. నాయుడు(స్వతంత్ర పార్టీ) అన్నారు.

శాసనసభలోని పార్టీల నాయకులందరు వెలిబుచ్చిన అభిప్రాయాలతో సభాపతి యేకీభవిస్తూ ఒకేరోజు ఇద్దరు నాయకులు మనను విడచి వెళ్ళుట మిక్కిలి విచారకరంగాయుందన్నారు. 19వ శతాబ్ది కడపటి భాగంలో యెందరో మేధావులు, అగ్రనాయకులు మన దేశంలో జన్మించారు. ప్రపంచంలో యెందరో మహానాయకులుజన్మించారు. టాండన్, రాయ్ మహానాయకులేగాక మంచి నాయకులని గొప్పవారి మంచిపనులు సదాభాసిస్తాయని, వారిని మార్గదర్శకులు నిడుకొని మనమువారి ఆత్మకు శాంతికలిగించిన వారమౌతామని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఆ తర్వాత రెండు తీర్మానాల నామోదించి సభ్యులందరు రెండు నిమిషాలు మౌనంగా నిలచి శ్రద్ధాంజలి సర్పించారు.

డా॥ మేల్కోటే సంతాపం

డా॥ రాయ్, పురుషోత్తమదాస్ టాండన్ మృతివల్ల భారతదేశం ఇరువురు మహానాయకులను కోల్పోయిందని డా॥ జి ఎస్. మేల్కోటే ఎం.పి. ఒక పత్రికా ప్రకటనలో విషాదం వెలిబుచ్చారు. క్రేడ్ యూనియన్ నాయకుడు మహదేవ్ సింగ్ కూడ విచారం ప్రకటించాడు.

భూమిపన్ను హెచ్చింపు బిల్లుకు అసంతృప్తి

నిజామాబాదు రైతుసభలో తీర్మానం

(మా విలేఖరి)

నిజామాబాద్, జులై 2

నిజామాబాద్ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యములో స్థానిక టౌన్‌హాల్‌లో గత నెల 24వ తేదీ మధ్యాహ్నము బహిరంగసభకు మల్లారం సర్పంచ్ గంగాగౌడు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ నర్సారెడ్డి మాట్లాడుచు రైతాంగానికి వ్యతిరేకమయిన విధానము, అధికపన్నులు విధించుట శోచనీయమనీ, ఇట్టి విధానమును రైతులంతా గట్టిగా ఎదిరించాలనీ ఉద్బోధించారు. ఇట్టి సమావేశములో యీదిగువ తీర్మానమును ఆమోదించారు. రైతాంగం ఈపాటికే అధిక పన్నుల భారముతో మునిగి పోయిందనీ, రైతులలో అత్యధికులు పేదలు ఉన్నారనీ ఇప్పటికే రైతులకు కష్టాలు యెక్కువఉన్నాయనీ. యీ పరిస్థితులలో భూమిశిస్తుపెంచుట రైతాంగం పట్ల మూలిగేనక్కపయిన తాటిపండు పడినట్లు ఉన్నదనీ, ప్రభుత్వం భూమిశిస్తును పెంచుటకు తెచ్చినబిల్లును ఉపసంహరించుకోవాలనీ తీర్మానించబడినది. పైనమావేశములో పట్టణ రైతులు, పల్లెటూర్ల రైతులు కూడ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు

డా॥ రాయ్ మృతికి సంతాప సూచకంగా మూసివేత

హైదరాబాద్, జులై 2

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ మృతికి సంతాప సూచకంగా నేడు రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు అన్నీ మూసివేయబడ్డాయి. అన్ని ప్రభుత్వ భవనాలపై పతాకాలు అవనతం చేయబడ్డాయి. నేడు ఉన్న ఉత్సవాలు కార్యక్రమాలుగూడ అన్నీ రద్దుపరచబడినాయి. రాష్ట్రములో నేడు సంతాపదినం జరుపవలసిందిగా నిన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

పిఠాపురంలో నివేశన స్థలాలు దానం

2.0 హరిజన కుటుంబాలకు

పిఠాపురం, జులై 2

పిఠాపురము పెద అది ఆంధ్రదేశ హరిజనులకొరకు సాంఘిక సంక్షేమ శాఖచే ఖరీదుచేయబడి ముస్సాలిటీవారికి అప్పగించిన సుమారు 12 యకరముల భూమిని 220 కుటుంబములకు గత నెల 24 తేదీ సాయంకాలము కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు ఆస్థాన్యశాఖా వివాణ ప్రచారక్ శ్రీ సాకా సూర్యచంద్రరాజుగార్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో కుటుంబములు విడదీసి నఫలీ కృతం చేయుటకు శ్రీ దామెర వెంకట జగన్నాథరావు (కౌన్సిలరు) పట్టణ హరిజనసంఘఅధ్యక్షకార్యదర్శులు వరుసగా శ్రీ లోడ మరిడయ్య, శ్రీ కట్టుసూర్యారావు, శ్రీ పెదపాటి మనస్సేనిల్లి కృపానందంగార్లున్ను జిల్లాహరిజన సేవాసంఘ ముతరుపున శ్రీ పాకా సూర్యచంద్రరాజుగారు పిఠాపురం వైర్ మెను శ్రీ దామెర వెంకటకృష్ణ సూర్యారావు కమిషనరు శ్రీ ఎ. సుబ్బారావు గార్లకు సుమారు నెల 15 రోజులు శ్రమించి కుటుంబము విడదీయుటలో తోడ్పడిరి.

పాముకాటుకు మంత్రాలతో చికిత్స

కూర్మగూడా గ్రామంలో, శ్రీ అంజిరెడ్డిచే

హైదరాబాదు, జులై 2

ఇబ్రాహీం పట్నం తాలూకాలోని కూర్మగూడా గ్రామానికి చెందిన శ్రీ అంజిరెడ్డి పాముకాటుకు మంత్రము వేసి దాని ప్రభావంతో బాధను తొలగించుటకు పూనుకొనినందున ఆ గ్రామము పాముకాటుకు గురిఅయిన బాధితుల రాకపోకలవల్ల అధిక తీర్థస్థలముగా రూపొందింది.

శ్రీ అంజిరెడ్డి పాముకాటు బాధితులకు చికిత్సచేసే సమయంలో వారిని పునరారోగ్యవంతులను చేయుటకు మంత్రాలు చెప్పాలు పద్యాలు వల్లించటము కద్దు. ఈ చర్యలవల్ల పాము కరచినవారు కోలుకోవటం జరుగుతోందని తెలుస్తున్నది.

మాస్కో క్రీడాపోటీలలో మిల్ఖాసింగ్ విజయం

మాస్కో, జులై 2

జ్మామెన్ స్కి బ్రదర్స్ అంతర్జాతీయ క్రీడా పోటీల సందర్భంగా 40 మీటర్ల పరుగులో మిల్ఖాసింగ్ (భారతదేశం) జయించాడు. పరుగు పోటీ నిన్న నిర్వహింపబడింది.

భూమి శిస్తు హెచ్చింపు బిల్లుకు

రాష్ట్ర వ్యాప్తంగా నిరసన

జులై 24 న జరుపాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పిలుపు

హైదరాబాద్, జులై 2

భూమిశిస్తును, కొన్ని సందర్భాలలో నూటికి నూరు పాళ్లు పెంచటకుద్దేశించి శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును ప్రభుత్వము ఉపసంహరించుకొనేట్లు చేయుటకు రాష్ట్ర ప్రజలందరు, ముఖ్యంగా రైతులు ప్రజాపుద్యమాన్ని లేవదీయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిన్న పిలుపునిచ్చింది.

శిస్తుపెంపు బిల్లు 24 గంటల వ్యవధిలో గూడిన సెలెక్టుకమిటీవారిచేతిలోనుండి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం సమావేశానికి రాష్ట్రమంతటి నుండి కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీ సభ్యులతో సహా 75 గురు హాజరయ్యారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ అధ్యక్షత వహించాడు.

పంచవర్ష ప్రణాళికలకు ఆర్థిక సహాయమనే సాకుతో రైతులందరిపై పన్నుల భారాన్ని పెంచిన ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ సభలో ఒకతీర్మానమామోదించబడింది. ప్రభుత్వవిధానం సామ్యవాద వ్యవస్థనిర్మాణోద్దేశానికే విరుద్ధమైనదని తీర్మానములో పేర్కొనబడినది.

అదనపుపన్నువల్ల రైతులపైభారం పెరిగి ఆహారోత్పత్తి నష్టం చేయుటకుద్దేశించిన ఉద్యమానికి గొడ్డలి పెట్టు కాగలదు. కనుక రైతులు జులై 24న రాష్ట్రమంతట నిరసనదినం జరుపాలని, బహిరంగ సభలు ప్రదర్శనల ద్వారా బిల్లును వ్యతిరేకించాలని రైతుసంఘం కోరింది.

మరో తీర్మానంద్వారా నాగార్జున సాగర్ రెండవదశనుచేపట్టుటకుసత్వర చర్యలు తీసుకోవాలని కోరబడింది. ఒరిస్సాలో వివాదాన్ని పరిష్కరించుకుని వంశధార, ఎగువసీలేరు ప్రాజెక్టులను పూర్తి చేయాలని అభ్యర్థించనైనది. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టు పనులను త్వరితగతిని చేపట్టాలని రైతు సంఘం కోరింది.

సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు తీర్మానాన్ని గూర్చి మాట్లాడుచు భ్యాంకులను జాతీయము చేసి ప్రణాళికలకు ఆర్థిక సహాయము పొందాలన్నారు.

మైసూర్ మంత్రివర్గం విస్తరణ

5 గురు మంత్రులు, 8 గురు ఉపమంత్రులు చే ప్రమాణస్వీకారం

బెంగుళూర్, జులై 2

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు మరో ఎనిమిదుగురు ఉపమంత్రులు, ఇద్దరు పార్లమెంటరీ కార్యదర్శుల పేర్లను ప్రకటించారు. ఈప్రకటనతో మైసూర్ మంత్రివర్గం సంఖ్య 27కు పెరిగింది. 15గురు మంత్రులు, 10 మంది ఉప మంత్రులు. ఇద్దరు పార్లమెంటరీ కార్యదర్శులు ప్రస్తుత మంత్రివర్గంలో నున్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనానంతరం గత వారం ప్రకటించబడిన 5 గురు నూతన మంత్రులు, 8గురు ఉపమంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ శ్రీ మంగళ్ దాస్ పక్వాసా ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.

శ్రీయుతులు వి. డి. జెట్టి, రామకృష్ణ హెగ్డే, డి. దేవరాజ్ అర్స్, నారాయణ గౌడ, కె. పుట్టస్వామి మంత్రులుగను, జె. హెచ్. పటేల్, కె. రామచంద్ర, కె. ప్రభాకర్, యం. మల్లికార్జునస్వామి, కొండజ్జి బసప్ప, ఆలూరు సాను పంతప్ప: ఆర్. దయానంద సాగర్, శ్రీమతి గ్రేస్ టక్కర్ ప్రమాణం స్వీకరించారు. జి. వి. శంకర్ రావు, హెచ్. సి. బోరయ్య పార్లమెంటరీ కార్యదర్శులు.

శ్రీ మొరార్జీ లండన్ ప్రయాణం

బొంబాయి, జులై 2

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ గత మధ్యరాత్రి విమానంలో యిచట నుండి లండన్‌కు బయలుదేరారు.

శ్రీ దేశాయ్ మూడు వారాల పాటు ఇంగ్లాండు, యూరోపు దేశాలలో పర్యటిస్తారు. ఇంగ్లాండు యూరోపు ఉమ్మడి మార్కెట్ దేశాల ప్రతినిధుల నాయకులతో భారత దేశ సమస్యలను, ఉమ్మడి మార్కెట్‌లోకి బ్రిటన్ ప్రవేశసమస్యనుగూర్చి దేశాయ్ చర్చిస్తారు.

జులై 9 న జెనీవాలో ప్రారంభమగు అక్యాజ్యనమితి ఆర్థిక, సాంఘిక సంఘ సమావేశంలో దేశాయ్ పాల్గొంటాడు.

నేడే డా॥ ప్రసాద్ హైదరాబాద్ రాక

పాట్నా, జులై 3

డా॥ రాజేంద్రప్రసాద్ రేపుఇరవై నుండి విహారంలోబయలుదేరి మధ్యాహ్నం 1-30 గంటలకు హైదరాబాద్ నగరం చేరుతారు.

ఈ వసంతకాలంలో డా॥ ప్రసాద్ హైదరాబాదులో గడుపాలని నిర్ణయించుకున్నారు. అచట తేక్‌వ్యూ గెస్టు హౌసులో డా॥ ప్రసాద్ వుండుటకు యేర్పాట్లు చేయబడినవి.

గుండెజబ్బుకు కొత్తమందు

లండన్, జులై 2

రక్తంలో కొవ్వు ద్రవ్యాలు గడ్డకడితే హృదయకండరాలు వ్యాధులు వస్తాయి. ఆ విధంగా కొవ్వు గూడుకట్టకుండా చేయడానికి ఉపయోగపడే కుందుగురించి చాలా సంవత్సరములుగా ప్రపంచమంతటా పరిశోధనలు జరుగుతున్నవి. అటువంటి కొత్త మందును కనిపెట్టినానని ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ ప్రకటించింది. రక్తంలో ఏ ద్రవ్యమూ గడ్డకట్టుకోకుండా కూడా చేస్తుంది తమందు.

ఈ కొత్తమందు ప్రయోజనాలను ఇంకా పరీక్షించుకున్నారు. బ్రిటన్‌లోనూ, ఇతర దేశాలలోనూ కూడా జరుగుతున్నయ్ ఈపరీక్షలు.

అభివృద్ధి దశలో ఉన్న దేశాలకృషి

సంతృప్తికరంగా ఉందని

వరల్డు ఎకనమిక్ సర్వేరిమార్కు

న్యూఢిల్లీ, జులై 2

అభివృద్ధి చెందే స్థితిలో వున్న పెక్కుదేశాలలో పారిశ్రామిక వస్తు ఉత్పత్తి లక్ష్యసాధనకయి జరిగే కృషి దృష్ట్యా ఏటాపొందే ఫలితాలు ఐదు శాతంనుంచి 10 శాతానికి పెరగటం జరిగిందని యునైటెడ్ నేషన్లు నిన్న విడుదలచేసిన 1961వ సంవత్సరపు ప్రపంచ ఆర్థిక పరిశీలన నివేదికలో పేర్కొనబడింది.

రువాండా, బురుండి స్వతంత్ర రాష్ట్రాల అవతరణ

కిగాలి, (రువాండా) జులై 2

43 సంవత్సరాల బెల్జియన్ పాలనానంతరం రువాండా పురుండి, రువాండా, బురుండి అను రెండు స్వతంత్రరాష్ట్రాలుగానిన్న యేర్పడినవి.

రువాండా, బురుండి రాజధానులందు స్వాతంత్ర్య వేడుకలు జరుపబడినవి. రువాండా రాజధానికి గాలిలో 18 వేలమంది జాతీయ పతాకాలి స్కరణోత్సవాన్ని తిలకించారు.

అలహాబాదు సమీపాన ఒకవ్యక్తి హత్య

అలహాబాదు, జులై 2

మొన్నమధ్యాహ్నం అలహాబాదు సమీపానమిన్ కుటిరోడ్డుపైఒకడుహత్య చేయబడ్డాడని, మరొకడు గాయపడ్డాడని తెలిసింది.

గ్రామంలోని రెండువర్గాలకున్న వివాదమే యీ హత్యకు కారణమట. ఒక వర్గానికి చెందిన 6 గురు వ్యక్తులు, మరో వర్గానికి చెందిన యిద్దరు వ్యక్తులను రోడ్డుపై పట్టుకుని ఒకనిని హత్యచేసి, మరొకనిని గాయపరచారు. వాంతకుల్లో ఒకడు పట్టుబడ్డాడు- మిగతా 5 గురు పోలీసులకు దొరకలేదు.

కోర్కెలు నెరవేర్చకున్న జులై 15 న సమ్మెచేస్తామని పాకీవాళ్ళ హెచ్చరింపు

అలహాబాదు, జులై 2

తమ అభ్యర్థనలను మున్సిపల్ కార్పొరేషన్ అంగీకరించకున్న జులై 10 నుండి సమ్మె జరుపుటకు ఇండోర్ మున్సిపల్ పాకీవాళ్ళు నిర్ణయించుకున్నారు. కరువుభత్యాన్ని పెంచాలని, ఆదివారం సెలవురోజుల్లో గూడ వేతన మీయాలని వీరు అభ్యర్థిస్తున్నారు.



హైదరాబాదు-ఎ

జులై 4 బుధవారం

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: వేదాంత సేవ (శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల (గ్రంథము నుండి) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 సి. ఆర్. మణి అయ్యర్: వయొలిన్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 వ్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమం) 1-30 ఆశాలతా కులకర్ణి: ఖయాల్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ రిలే, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు రిలే, 2-30 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ వార్తలకు, 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్, 7-30 శ్రోతలు కోరిన పాటలు: 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8-30 ప్రసంగము, 8-40 శంకరరావ్: సితార్ ఆంథొనీ మాత్యూస్: వయొలిన్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగమ్ సంగీత్, లక్ష్మీశంకర్, 10-00 ఆశాలతా కులకర్ణి: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ రిలే 7-45 ప్రసార సమాప్తి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందము మను యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ: 9 గం: నుంచి 1 వరకు
సా: 5 గం: నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
వాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.

జులై 3, 4, 5 తేదీలు

సా: 2-30 గం.

ప్రత్యేక మ్యాట్నీలు.

రాజపుత్రి రహస్యం

(తెలుగు)

తా: అంజలీదేవి, రామచంద్రన్.

కమల్ టాకీస్

బాదర్ ఘాట్ ఫోన్ నెం: 5996.

5 వ సంయుక్త వారం!

దేవి ఫిల్మ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

దీపక్ మహల్ - హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30 గం:

—నవయుగ విడుదల.

పంచాయతీరాజ్ లో గ్రామ సభల పాత్ర

పరిశీలక బృందం నియామకం

న్యూఢిల్లీ, జులై 2

గ్రామ సభలు సమర్థంగా కట్టుదిట్టముగా పనిచేసేట్టు చూడడం ఎలాగు? అనే విషయము పరిశీలించే నిమిత్తము శ్రీ ఆర్.ఆర్. దివాకర్ అధ్యక్షతన కేంద్ర సమాజ సంక్షేమ, పంచాయతీ రాజ్య సహకార మంత్రిత్వశాఖ ఒక పరిశీలక బృందాన్ని నియమించింది. ఈ బృందం 5 నెలలలోగా నివేదికను సమర్పిస్తుంది.

గ్రామప్రజాభీష్టం యొక్క ఆకాంక్షలను వాస్తవిక జగత్తులో రూపొందింప చేయతాల్సిన కార్యవర్గంగా పంచాయతి పని చేయగలగాలి. పంచాయతీ రాజ్యం యొక్క లక్ష్యం ప్రజలంతా పాల్గొనే ప్రజాస్వామ్యాన్ని రూపొందింపజేయడమే. గ్రామంలోని వయోజనులందరితో కూడిన గ్రామ సభ మంతనాలు సాగించడమేగాక, ఆయా కార్యక్రమాలను రూపొందించి జరుపడంతో గ్రామ సభ దాని కార్యవర్గం లయిన గ్రామ పంచాయితీలో సహకరించే వీలుఉండాలి- ఈలక్ష్యాన్ని ఎలా సాధించాలి? అనే విషయం పరిశీలించవలసి ఉంది.

గ్రామ సభకు చట్టబద్ధమైన వర్గాణన ఇవ్వాలని, కార్యక్రమాలను రూపొందించడంలోను పురోగతిని సమీక్షించడంలోను గ్రామసభకు చట్టం ద్వారా తగినపాత్ర కల్పించాలనీ, 1961 లో జరిగిన కేంద్ర స్థానిక స్వయం పరిపాలనా మండలి అయిదవ సమావేశం సిఫార్సు చేసింది- 1960లో జరిగిన కేంద్రీకుండలి రెండవ సమావేశం 1961 లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్య శాఖా మంత్రుల మహాసభ ఈవిషయాన్ని పునరుద్ఘాటించాయి కొన్ని రాష్ట్రాలలో గ్రామ సభకు ఇదివరకే చట్టబద్ధంగా పరిగణన అభించింది- వారికి కొన్ని ప్రత్యేక విధులను కూడా అప్పగించడం జరిగింది- అయినా గ్రామ పంచాయతీపై తగినంత ప్రాబల్యాన్ని వహించగల సంస్థగా అదియింకా రూపొందలేదు. అధికారాలను, బాధ్యతలను వికేంద్రీకరించి, వివిధ స్థాయిలలో ప్రజా ప్రతినిధులకు వాటిని సమంజసంగా పంపిణీ చేయాలంటే యీ అధికారాలూ బాధ్యతలూ తగు సంస్థల ద్వారా నిర్వహించబడేట్టు చూడాలి. కాబట్టి పంచాయతీ సమితి అధ్యక్షునికి, అప్పగింత పెట్టిన అధికారాలను పరిశీలించి, వారు సంస్థ ద్వారా మెరమెక్కుండా తమ అధికారాలను నిర్వహించేట్టుట్టు కట్టుదిట్టమయిన రక్షణలను ఏర్పాటు చేయాలి.

పరిశీలక బృందం గ్రామసభ, గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి పని చేసేతీరును పరిశీలించి, గ్రామ సభ యొక్క అభిప్రాయాలు, అదేశాల ప్రభావం గ్రామ పంచాయతీ విధానాల నిర్ణయాలపై ఎంతవరకు ప్రచురితం అవుతున్నాయి. గ్రామసభ ఆయా కార్యక్రమాలు అమలు జరపడంలో ఎంతవరకు భాగస్వామ్యము వహిస్తోందో నిర్ణయించడము జరుగుతుంది. గ్రామ పంచాయతీలసర్పంచ్‌లు, పంచాయతీ సమితులప్రధానులకు ప్రస్తుతం అప్పగింపపెట్టిన అధికారాలు విధులూ పంచాయతీలూ పంచాయతీ సమితులు ఒక్కపంక్తిగా క్రమబద్ధముగా పనిచేయడానికి ప్రతిబంధకంగాఉన్నాయా లేదా అనే విషయం కూడ యీ పరిశీలక బృందం పరిశీలిస్తుంది- గ్రామ సభ పంచాయతీ రాజ్యానికి ప్రాతిపదికగా రూపొందేట్టు, సర్పంచులు, ప్రధానులు సంస్థద్వారా క్రమబద్ధంగా పనిచేసేట్టు చూడడడానికి అవసరమైన చర్యలనుపరిశీలకబృందం సూచిస్తుంది.

పరిశీలక బృందం సభ్యులువీరు:- శ్రీ ఆర్.కె. పాటిల్, శ్రీ ఎస్. ఎన్. ద్వివేది, ఎం-పి- శ్రీమతి సరోజినీ మహిషి, ఎం- పి, శ్రీ జెయన్. పవాడియా, శ్రీ ఎస్.ఎమ్. జోషీ, శ్రీ రఘుబీర్ సహాయ్, శ్రీ జి-పి. జైన్, రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎస్. మెహతా, మద్రాసు ప్రభుత్వ అదనపు అభివృద్ధి కమీషనరు శ్రీ వి. వెంకటాచలపతి, ఉత్తర ప్రదేశ్ పంచాయతీలశాఖ డైరెక్టరు శ్రీ భగవన్ సింగ్. ముస్సోరీలోని జాతీయ సమాజాభివృద్ధి సంస్థకుచెందిన శ్రీసుగతాదాస్ గుప్త పరిశీలకబృందానికి కార్యదర్శిగా పనిచేస్తారు.

మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ ప్రకటన

సారాయి దుకాణంపై దాడివార్త గురించి

మహబూబ్ నగర్, జులై 2

మహబూబ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. నర్సిములు యిలా ప్రకటిస్తున్నారు:

గతనెల 28 వ గోలకొండ పత్రికలో మహబూబ్ నగర్ సారాయి దుకాణంపై మున్సిపల్ కౌన్సిలర్ దాడి అనువార్త చూడగానే నాకు ఆశ్చర్యం కలిగినది సారాయి ముస్తాజర్ బ్లాక్ సారాయి దుకాణాల నంఖ్య పెంచి తమ స్వార్థాన్ని పూడ్చుకోవటానికి ఎన్నోరకాలుగా ప్రజలను దోచుకోవటం జరుగుచున్నది. రోజువారి అల్లర్లకు కారణమగుచున్నది. ముస్తాజర్ చేస్తున్న చట్టవ్యతిరేక చర్యలను అరికట్టడానికి ప్రయత్నం చేయటం జరిగినది. అవాడు జరిగిన అల్లరికి నాకు ఏలాంటి సంబంధంలేదు. నేను కమ్యూనిస్టు సభ్యుడను కాను. నేను స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ కమిటీకి ఎన్నికైనాను. ముస్తాజర్ కొందరి రాజకీయ నాయకుల మద్దతు చేత పై విధంగా బ్లాక్ దుకాణాలు అమ్ముస్తున్నారు మున్సిపల్ కౌన్సిలర్ సారాయిదుకాణంపై దాడిఅనువార్త పూర్తిగా నిరాధారమైనది. కమ్యూనిస్టు అనేది అంతకు అబద్ధం. అరెస్టుఅయి వాడనేది శుద్ధ అశుద్ధమని ఇలాంటి అబద్ధపు ప్రకటనలు చేయవద్దని మనవి చేస్తున్నాను.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ రిలే, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ రిలే, 12-10 టి. జి పద్మనాభన్, 12-30 హైదరాబాద్ ఎ రిలే, 2-00 సి. ఆర్. మణి అయ్యర్: వయొలిన్, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ రిలే, 6-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ రిలే, 9-15 లలిత్ సంగీత్: 9-30 హైదరాబాద్ ఎ రిలే, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ రిలే, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8.30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 లైన్ కుమార్ లైన్: బిల్ తరంగ్, జస్వంత్ సింగ్: మండోలిన్ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 మడిమాల, ఇతర ప్రాంత సంగీతము (తమిళనాడు), 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, వ్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికవార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తా చిత్ర సమీక్ష 7-40 విరామ సంగీతం, 7-45 లలితసంగీతము: 8-00 జీవశిల్పం, నాటిక రచన: పాంచాలి, సమర్పణ: బందాకనకలింగేశ్వరరావు 8-30 ఆకాశవాణి వాద్య బృందము, 9-00 అం-వా, 9-15 లలితసంగీతము, పి. సీత ఎ. సత్యవతి, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 ఎమ్. డి. భాసిం సాహెబ్ క్లారినెట్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

వెండి, బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జులై 2

బంగారం	124-00
ఆర్నెట్ చిప్	124-25
నవరసు	93-00
వెండి(100)	212-00
వెండి చిల్లర	2-19

సారంగపురంలో సహకార చక్కెరమిల్లు

యేర్పాటుకు సన్నాహాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, జులై 2

నిజామాబాద్ సమీపమున నున్న సారంగపురంవద్ద నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణకార్యక్రమము వేగిరముగా జరుగుచున్నది. మ్యానేజ్ కమిటి 82 లక్షల విలువగల మిషినరిని కొనుగోలు చేసినది. ఇంకా 50 లక్షల విలువగల మిషినరీ కొనబడునని, ఆర్డర్ కూడ ఇవ్వబడినది ఫ్యాక్టరీ నిర్మాణం 1962-63 సంవత్సరములో పూర్తి కాగలదనీ సహకార చక్కెర ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ శాయిరెడ్డి మా ప్రతినిధితో చెప్పారు. ఫ్యాక్టరీ నిర్మాణస్థలమువయిన గోదాములు, స్టోరుకీపరులు కట్టబడుచున్నాయి. ప్రజలచే దాదాపు 9 లక్షలపైన షేర్లు పోగుచేయబడినవి. ఫ్యాక్టరీ షేర్లు ఎక్కువగా ఖరీదుచేసికొనుటను పూర్తి చేయగలరని శ్రీ శాయిరెడ్డి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్య పాఠశాల వార్షికోత్సవం

నిజామాబాదులో

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, జులై 2

కతనెల 24న శ్రీ నూతన వైద్య పాఠశాల 17 వ వార్షికోత్సవము అతి వైభవముగా జరుపబడినది. ఉదయము స్టేట్ బ్యాంకు మేనేజరు శ్రీ వి. వి. సుబ్బారావు ధ్వజారోహణము చేశారు. అట్టి సమయములో శ్రీ వి. వి. సుబ్బారావు నూట్లాడుచు విద్యార్థులు ఎక్కువ చదువుకొనవలయునని, క్రమశిక్షణను పాటించవలయునని, స్కూలుకు కీర్తి ప్రతిష్ఠలు తేగలరని ఉద్బోధించారు. తదుపరి పాఠశాల సర్వసభ్య సమావేశమునకు శ్రీ పార్థి శాలరాజయ్య గుప్త అధ్యక్షతవహించారు. సమావేశములో గత సంవత్సరము ఆదాయ వ్యయములను 1962-63 సం: పు బడ్జెటునుకూడ ఆమోదించబడినది.

సాయంత్రము జరిగిన బహిరంగ సభకు వికింద్రాబాద్ ప్రముఖవ్యాపారస్తులు శ్రీ బదర శ్రీనివాసులు గుప్త అధ్యక్షతవహించారు. శ్రీ శ్రీనివాసులగుప్తకు కమిటీతరపున సన్మాన పత్రము శ్రీ ముక్కు చంద్రశేఖరరావు గుప్త సమర్పించారు. కమిటీ కార్యదర్శి శ్రీధర్మరాజుగుప్త కార్యదర్శి నివేదికలో ఇలా పేర్కొన్నారు: ఈ పాఠశాల ఒకేఒక ఉపాధ్యాయునితో ప్రారంభించబడినదనీ, నేటికి సంపూర్ణ ఉన్నత పాఠశాలగా మారినది. పాఠశాలలో ఎనమిది వందల విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారు. ఇట్టిపాఠశాల భవననిర్మాణం 9 వాడి నగరులో మాణిక్ భవనము పేరుతో నిర్మించుచున్నాము. భవన నిర్మాణమునకు 280 వేలు అంచనా వేయబడినదనీ, దాదాపుపూర్తి కాబోవుచున్నదని కూడ తెలియజేశారు. ప్రభుత్వముకూడ ఎక్కువసహాయము చేసినదనీ ఆయన తమ నివేదికలో పేర్కొన్నారు. ఆర్యసమాజ్ సంచాలకులు శ్రీ రుద్రదేవుశాస్త్రి ఉపన్యసించుచు పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపని యననే గాక తల్లిదండులతెలుల కూడ ఉన్నదన్నాడు. శ్రీ శ్రీనివాసులు గుప్త మాట్లాడుచు విద్యలేనివాడు పశువుగానుండునని, మనిషికి చెన్నముఖ ముఖ్యమెట్లనో విద్య గూడ ముఖ్యమనీ ఆయన అన్నారు. తదుపరి పాఠశాలలో క్లాసులవారిగా నెగ్గిన ప్రథమ ద్వితీయులకు బహుమతులు ఇవ్వబడినాయి. స్కూలు మొత్తములో శ్రీ బింబాద్రి మొదటిశ్రేణిగా, శ్రీ ఎ. భూమిరెడ్డి రెండవ శ్రేణిగా వచ్చిన విద్యార్థులకు పూలమాలతో సత్కరించారు. కృష్ణమాచార్యుల కృతజ్ఞతా వందనములతో సమావేశము అంతమొందినది.

నూతన సచివాలయ భవన నిర్మాణావశ్యకత పరిశీలనకు కమిటీ

ఆర్థికమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిందని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 2

బేగంపేటలో నూతన సచివాలయ భవన నిర్మాణ పథకం ఆర్థిక పొదుపు విషయాల పరిశీలన సమగ్రంగా జరుగు వరకు ప్రతిపాదన ఆపివేయబడిందని నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి తెలిపారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన శ్రీయుతులు మీర్ అహమద్ అలీఖాన్ (భవనాలు, రవాణారుల మంత్రి) కిలచన్న (స్వతంత్రపక్ష నాయకుడు), కె. వి. నారాయణరెడ్డి (యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు) పి. మందరయ్య (ప్రతిపక్ష నాయకుడు) గారలతో ఒక కమిటీ యేర్పాటు చేయబడింది. యీ కమిటీ బేగంపేటలో సచివాలయ భవన నిర్మాణం సముచితమో, కాదో పరిశీలించి నివేదిక నందజేయగలదు. అట్టి నివేదిక అందగానే అంతిమ నిర్ణయం తీసుకోబడునని ముఖ్యమంత్రి చెప్పారు.

రు. 150 లక్షల ఖర్చుతో నూతన సచివాలయ భవనాన్ని నిర్మించుట ప్రస్తుతం అవసరమేమో కమిటి పరిశీలించాల్సి వుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ బేగంపేట సమీపాన భవనం నిర్మించదలచినచోట భూమిని క్రమబద్ధీకరణకు యింతవరకే రు - 20 లక్షలు ఖర్చుపెట్టబడినవని, హుసేన్ సాగర్ ఒడ్డున మిక్కిలిసుందరమయిన స్థలం సచివాలయానికి యొసికి కేటాయించబడిందని, భూమి ప్రభుత్వానిదే నని చెప్పారు.

లేఖావళి

మహబూబ్‌నగర్ శ్రీ అంజనేయ ధర్మశాల దుస్థితి

ఆర్యా!

స్థానిక తూర్పుకమాన్ సమీపములో నున్న శ్రీ అంజనేయ స్వామి వారి ధర్మశాల పూర్తిగా దెబిపోయి ఈ వర్షాకాలములో పడిపోవుటకు సిద్ధముగానున్నది గత కొన్నిసంవత్సరములనుండి ఈ ధర్మశాల నిర్వహణ శ్రీ సికారామాంజనేయ గ్రంథాలయము వారు నిర్వహించు చుండిరి. వీరి కాలములో ప్రయాణీకులకు బాటసారుల సౌకర్యముతోపాటు ధార్మిక సాంఘిక సాహిత్య సంగీత కార్యక్రమాలకు కేంద్ర స్థానముగా ఈధర్మశాల ఉపయోగపడేది. ఈ ధర్మశాల ఆవరణములో ఈ సమాజము వారి గ్రంథాలయము ఒకటి ప్రస్తుతము నిర్వహింప బడుచున్నది. ఈ గ్రంథాలయ నిర్వాహకులు గణపతిఉత్సవాలు జయంత్యుత్సవాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ధర్మశాల హాలులో నిర్వహించేవారు ఎంతో అభివృద్ధిలోకి వచ్చిన ధర్మశాలను రెండు సంవత్సరముల క్రిందట అభివృద్ధి నిరోధకులగు ఒక వకీలుగారు ఒక పురోహితుడు కలసి గ్రంథాలయం వారు ధర్మశాల పేరుతో అదాయాన్ని పెంచుకొనుచున్నారని అపనిందచేస్తూ ధర్మశాలమప్రభుత్వ స్వాధీనము గావించుకొనవలసినదిగా మహబూబునగరం తహశీల్ కార్యాలయంలో దరఖాస్తు పెట్టగా వారు గిర్దావర్‌నువంపి పంచనామా చేయించి తమ స్వాధీనము గావించుకొన్నారు తహశీల్ వారు స్వాధీనపరచు కొన్నప్పటినుండి ధర్మశాల గదులలోనున్న కుటుంబాలవారి వద్ద కిరాయ వసూలుచేయుచున్నారు. కాని ధర్మశాల హాలు పైకప్పు కేవలి అంతా చెదిరిపోయి వర్షాకాలములో కూలిపోవుటకు తయారయినా దీని అభివృద్ధిని గూర్చి ఆలోచించు వారు లేరు. గోడలన్నీ సున్నములాలిపోయి పెద్ద పెద్ద రంధ్రము లేర్పడి పూర్తి అధ్వాన్నస్థితిలో నున్నది. గ్రంథాలయవారి అల్మారాలు పుస్తకములు వానకు తడిసిపోవుచున్నవి. పట్టణ మధ్యలోనున్న ఈధర్మశాల స్థితిగతులు అడుగువారులేరు-ధార్మికులకు ఈపట్టణము గొడ్డుపోయినట్లు కనుపించుచున్నది ఒక్కదరఖాస్తుతో ప్రభుత్వ స్వాధీనము గావించిన అవకలుగారు పురోహితులవారు ధర్మశాలను కట్టించిన బాగుండెడిది. రాబోవు వానకాలములో పైకప్పుఅంతా కూలిపోగలదు. ధార్మిక సంస్థలపట్ల యిచ్చటి ప్రజానాయకులకు నిర్లక్ష్యమెందుకో తెలియకుండా వున్నది. ఇట్లు

జానకిరామశర్మ

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ ఆండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 2

(క్వింటల్ ధరలు)

పొలక్కులు బియ్యం	55-00	58.00
గుజ్జులు	61-00	62.00
నెం. 19 నెంబర్లు	58-00	59 00
దొడ్డు బియ్యం	49-00	52 50
గర్కులు	50-00	53-00
వానకళాంబు	58-00	61-00
బంగారు తీగెలు	65-00	68 00
గొట్టెబియ్యం	42-00	47-00
24 నెంబర్లు	65-00	68 00
ఎస్.టి.కె. బియ్యం	64-00	66-00
కొత్తసాంబర్లు	66.00	79-00
పాతసాంబర్లు		
కుసుమ బియ్యం	59-00	60-00
వచ్చకొన్నలు	38-00	41-00
చట్టికొన్నలు	39-00	42 50
తెల్లకొన్నలు	46-00	50-00
వనుపు	162-00	164-00
కందులు పెద్దవి	50-00	53-00
కందులు చిన్నవి	46-00	48-00
మినుములు	74-00	80-00
సెనగలు	44-00	46 50
పెసలు	45-00	50-00
ఉలవలు	28-50	31-00
తెల్లం	47-00	57-00
మిరపకాయలు	145-00	205-00
చింతపండు	75-00	95-00
పుల్లిగడ్డ	14.00	17-00
యెల్లిగడ్డ	88-00	105-00
తెల్లనువ్వులు	108-00	135-00
ఆముదాలు	58-00	60-00
ధనియాలు	57-00	66-00
కుసుమలు	54-00	57-00
ఇలాతివల్కు పెద్దది	102-00	104-00
ఇలాతివల్కు సం: 18	74-00	78-00
జన్సి గోధుమలు	61-00	70-00
శర్బతి గోధుమలు	52-00	60-00
వత్తిగింజలు	85-00	89-00
కందులు పెద్దవి	50-00	53-00
కందులుచిన్నవి	46-00	49-00
కందివప్పు పెద్దది	70-00	72-00
కందివప్పు చిన్నది.	62-00	64-00
పెనగవప్పు	52-00	56-00
మినువప్పు	108-00	110-0
పెసరవప్పు	70-00	71-00
పల్కునూనె 10 కిలో	17-94	18-00
కల్నిపిండి	25-00	25-25

8 వ మహత్తర వారం

కుటుంబములకు వినోద చిత్రం.

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

ప్రభాత్ - హైదరాబాద్

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

ప్రకాశ్ టాకీస్ లో
హెచ్చుతరగతులకుఅడ్వాన్సుబుకింగ్.

4 వ వారం:

రామా — వరంగల్
మోహన్ — నిజామాబాద్

—విజయ విడుదల.

సాంకేతిక విద్యాశాఖ హైద్రాబాద్ (ఆం.ప్ర)

ప్రకటన

హైదరాబాదులో కోఎడ్యుకేషనల్ ప్రభుత్వ సంగీత కళాశాలలో కాళాశాస్త్రిక శాఖలకొరకు నియమించబడిన అర్హతలుగల అభ్యర్థులనుండి 30-7-1962 తేదీనగాని లేక అంతకుముందుగాని సాంకేతిక విద్యాశాఖాధికారి, హైదర్‌గూడా హైద్రాబాద్, ఆంధ్రప్రదేశ్ వారికి చేయవలసినదరఖాస్తులు కోరబడుచున్నవి. తెలంగాణా నివాసులై ముల్కీ సర్టిఫికెట్ కలిగియుండి పదవులకు కావలసిన అర్హతలు కలిగియున్న అభ్యర్థులకు ప్రాముఖ్యత యివ్వబడును.

కర్ణాటక సంగీత శాఖ

కరువు భత్యములతో కూడిన వేతనపు స్కేళ్లు

ఎ) లెక్చరర్, గాత్రము (వోకల్)	భాషి — ఒకటి.	రు. 180-7½-210-10-300-15-375

హిందూస్తానీ సంగీతశాఖ

బి) లెక్చరర్, గాత్రము (వోకల్)	భాషి — ఒకటి.	రు. 180-7½-210-10-300-15-375
సి) లెక్చరర్, థియరీ	భాషి — ఒకటి.	రు. 180-7½-210-10-300-15-375
డి) లెక్చరర్, సితార్	భాషి — ఒకటి.	రు. 180-7½-210-10-300-15-375
ఇ) లెక్చరర్, తబలా	భాషి — ఒకటి.	రు. 180-7½-210-10-300-15-375

కథక్ నృత్య శాఖ

ఎఫ్) తబలా అసిస్టెంటు	భాషి — ఒకటి.	రు. 140-5-155-7½-200-10-250

పైన చెప్పబడిన (ఎ) నుండి (ఇ) వరకుగల పదవులకు కావలసిన అర్హతలు.

1. అంగీకరింపబడిన విశ్వవిద్యాలయములలో సంగీతమునకు చెందిన ఆయా భాగములలో డిగ్రీ పొంది యుండవలెను.

లేక

2. (i) ఎస్. ఎస్. ఎల్. సి. లేక అంతకు సమాన తరగతి వరకు శాని చదివియుండవలెను.

(ii) (ఎ) ఆయా సంగీతపు శాఖలలో ప్రసిద్ధి చెందిన విద్వాంసునివద్ద క్రమమైన శిక్షణ పొందియుండవలెను లేదా ప్రసిద్ధి చెందిన సంగీత విద్యాలయమునుండి ఆయా సంగీత శాఖలకు సంబంధించిన డిప్లొమా కలిగి కనీసము రెండు సంవత్సరముల శిక్షణానుభవము కలిగి యుండవలెను.

లేదా

(బి) గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలలో ఆయా శాఖలకు చెందిన హయ్యర్ గ్రేడ్ సంగీతపు పరీక్షలో ఉత్తీర్ణులై కనీసము 4 సంవత్సరాల శిక్షణానుభవము కలిగియుండవలెను.

(ఎఫ్) పదవికి

(i) తెలుగుభాషలో చదువుట, వ్రాయుట తెలిసియుండి ఉద్బోధనా శక్తికలిగియుండవలెను. కనీసము ఎస్. ఎస్. యల్. సి. వరకు చదివిన అభ్యర్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

(ii) ఆయాసంగీతపుశాఖలలో ప్రసిద్ధిచెందిన విద్వాంసునివద్ద క్రమమైన శిక్షణపొందియుండవలెను (లేదా) ప్రసిద్ధిచెందిన సంగీతవిద్యాలయముల నుండి ఆయాసంగీతశాఖలకు సంబంధించిన డిప్లొమా (లేదా) గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలలో ఆయాశాఖలకు చెందిన హైయ్యర్ గ్రేడ్ సంగీతపరీక్షలలో ఉత్తీర్ణులై యుండవలెను.

(iii) కనీసము రెండు సంవత్సరముల శిక్షణానుభవముకలిగి యుండవలెను.

3. వయస్సుకు సంబంధించిన అర్హతలు :-

1-7-1962 తేది నాటికి "ఎ" నుండి "ఇ" వరకు గల లెక్చరర్ పదవులకు అభ్యర్థుల వయస్సు 45 సంవత్సరములకు లోపున్నూ "ఎఫ్" అయిటమును చెందిన తబలా అసిస్టెంట్ పదవికి 40 సంవత్సరములకు లోపున్నూ కలిగియుండవలెను. నిమ్నజాతి, నిమ్నతరగతులు, మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల వయస్సు విషయములో 5 సం: రియాయతి ఉంటుంది.

నియమిత దరఖాస్తుఫారములు, 25 న. పై. అంటించి అభ్యర్థుల అడ్రసుగల కవరును సాంకేతిక విద్యాశాఖాధికారి కార్యాలయము, హైదర్‌గూడ, హైదరాబాద్ వారికి పంపిన పొందగలరు

సం॥ సి. వి. డి. మూర్తి,
డైరెక్టరు
టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు.

నగర వార్తలు

గాంధీ అధ్యయన మండలి సమావేశం

గాంధీ స్మారక నిధి సంస్థ ఆధ్వర్యమున యిక్కడతత్వప్రచార కేంద్రంలో నిన్న జరిగిన గాంధీ అధ్యయనమండలి సమావేశానికి శ్రీ రామానంద్ అధ్యక్షత వహించారు. సమావేశములో విద్యార్థుల విధులు అన్న అంశము గురించి శ్రీయుతులు ఎస్. యాదగిరిరావు, వి. చంద్రశేఖరాచార్య, యం. నారాయణరావు, కె. రాజయ్య, యన్. బాలసుందరం మొదలైనవారు ప్రసంగించారు. వచ్చే ఆదివారంనాడు జరిగే అధ్యయనమండలిసమావేశంలో వయోజన విద్య అన్న విషయముపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడ్డాయి.

20 వ సంయుక్త వారం

కాబూ మూవ

జిల్లాపరిషత్తు సమితుల అధికారులు ఉద్యోగుల నియమాలు

కానుకలు మొదలైనవి స్వీకరించుటలో

హైద్రాబాదు, జులై 2

1959 అంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులుజిల్లాపరిషత్తు-చట్టం రాష్ట్రగవర్నర్ చే విధించబడ్డ నిబంధనలలో జిల్లాపరిషత్తులు పంచాయతీ సమితుల అధ్యక్షులు పూర్వఅనుమతి లేకుండా పరిషత్తులు, సమితులలో పనిచేయు అధికారి మరియుఉద్యోగి పరోక్షంగా గాని ఐహికరంగంగాగాని, తనకు సంబంధించినవారితరఫున యేవిధమైన బహుమతి, ప్రతిఫలం పొందరాదని పేర్కొంటూ వాటిని నిషేధించటం జరిగింది.

ఈసంస్థలకుచెందిన అధికారి లేక ఉద్యోగి యితరులకు చెందిన వాహనాలను బాడుగకు తిరిగే వాహనాలను ఉచితంగా స్వంతానికి వాడుకోరాదని నిబంధనలలో స్పష్టంచేయబడినది. ఈఉద్యోగులు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు మినహా మరేయితర ప్రజాస్థానిక సంస్థకు సంబంధించిన విధుల వసూళ్ళలో భాగస్వాములు కారాదన్న నియమము పైనిబంధనలలో విధించబడినది.

పాఠశాలల వార్షికోత్సవాలకు లేక పేరెంట్సు దినోత్సవానికి విద్యార్థులు బహుమతి ప్రదానమునకు తరగతికి సంబంధించిన వానికి పాఠశాల విద్యార్థులు,క్రీడలు,సాంస్కృతికప్రదర్శనలకు నిధివసూలుచేయుటకు అర్హులైనవిద్యార్థులకు స్కూలుఫీజాలు పుస్తకాలు అవాంఛనీయ కల్పించుటకు స్కూలు విద్యార్థుల విజ్ఞానయాత్రలు విద్యా విషయక ఎగ్జిబిషన్లు ప్రచారము మొదలైనవి నిర్వహించుటకు జిల్లా పరిషత్తు సమితులకుచెందిన ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సమితి, పరిషత్తులకు చెందిన అధ్యక్షులు జిల్లావిద్యాశాఖాధికారితో సంప్రదించిన మీదట అనుమతియిచ్చుటకు వీలుకల్పించబడినది.

పంచాయతీసమితి జిల్లాపరిషత్తులందు నియమితులైన అధికారులు లేక ఉద్యోగులు డబ్బుకు కక్కుర్తిపడి సంస్థలలో ఉపాధికల్పించి యితరులకు లాభంచేకూర్చుటకై యేవైనాసంస్థలలోని ఉద్యోగాలకు రాజీనామాలు పెట్టించి వాటిలో తమవారిని నియమించరాదని వాటిలో పేర్కొనబడినది. ఈసందర్భంలో తీసుకోబోయే చర్యలుకూడా నిబంధనలలో వివరించబడినవి.

"నిద్రవ్యాధి"కి కొత్త చికిత్సావిధానాలు

బ్రిటన్‌లో పరిశోధనలు

లండన్, జులై 2

"నిద్రవ్యాధి"(స్లీపింగ్ సిక్‌నెస్)ని కలుగజేసే క్రిముల ప్రవర్తనను గురించిన ముఖ్య విషయాలను లండన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ శాలాలకు శాస్త్రవేత్తలు కనిపెట్టినారు. ఈవ్యాధిని మాత్రమే కాక మలేరియావంటి ఇతర వ్యాధులను కూడా నయము చేయడానికి ఉపయోగపడే కొత్తమందులనూ, కొత్త చికిత్సలనూ ఇప్పుడు కనిపెట్టిన అంశముల సహాయముతో రూపొందించే అవకాశము కలదు.

శాస్త్రవేత్తలు ఇప్పుడు కనిపెట్టిన అంశములని: "ఈవ్యాధిని కలిగించే క్రిములలో రెండు రకములున్నవి. ఒక రకము ఈగలద్వారా ఇవి మనుషులలోనూ, పశువులలోనూ ప్రవేశించుతవి. ఎన్ని మందులను వాడినా బావకుండా చాలాకాలము దేహంలో నిలువగలవు. వ్యాధి నివారణ మందులవల్ల కొన్నిక్రిములు చచ్చినా అవయవాలలో అక్కడక్కడ అంటిపెట్టుకొని ఉండే క్రిములు నశించవు.

పైగా స్వరూపము మార్చుకుంటని మలేరియావంటి వ్యాధులకు ఆదేకారణమనీ, ఆ స్వభావమువల్లనే యీ క్రిములు మందులకు లొంగడములేదని తేలినది. అయితే "స్లీపింగ్ సిక్‌నెస్" కలిగించే క్రిములు కొన్ని మార్పులను మాత్రమే కలిగించుకొనగలవు. యీ క్రిములనుంచి పుట్టే ప్రధాన పదార్థములను విడతీసినారు. (అంటిజెన్స్) అంటే యీ వ్యాధిని కలిగించే క్రిములను నివారించడానికి రసాయనాలు తయారు చేయవచ్చునన్నమాట.

రక్తప్రసరణములోనుంచి తప్పించుకొని ఇతరభాగాలకు క్రిములు దాగినప్పుడు వాటి సంఖ్య పెరుగుతున్నదని మరికొంతమంది శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇట్లా వీటిసంఖ్య పెరగడము అనేది ఎక్కడ జరుగుతున్నదీ కనిపెడితే, దాగి ఉండే క్రిములను సంహరించే మందులను తయారు చేయగలుగుతామని అంటున్నారు శాస్త్రవేత్తలు."

ఇందోర్‌లో పోలీస్ లాఠీఛార్జి

ఇందోర్, జులై 2

ఇందోర్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఛార్జీల హెచ్చింపుపట్ల నిరసన ప్రదర్శనలుజరుపుచున్న ప్రదర్శకులతో కలియుటకు ప్రయత్నించిన జన సమూహముపై నిన్న పోలీసు లాఠీ ఛార్జి జరిపింది.

రాష్ట్రంలో 8 మందికి వృద్ధాప్యపు భరణాలు

ప్రభుత్వం మంజూరు చేసిందని అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రకటన

హైద్రాబాదు, జులై 2

వృద్ధులకు యేర్పాటుచేసిన పథకంకింద యింతవరకు 458 మంది దరఖాస్తులను ప్రభుత్వానికి పంపారని వారిలో 8 మందికి పింఛనులు చెల్లించుటకు రూ- 218-50 నఫైసలు-వ్యయమైందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ గురుస్వామి రెడ్డి ప్రశ్నకు యిచ్చిన జవాబులో పేర్కొన్నారు-

రాష్ట్రలఘు పరిశ్రమల మంత్రి డా॥ ఎం- ఎస్- లక్ష్మీనర్సయ్య శ్రీ రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు చెప్పిన జవాబులో తెలంగాణా ప్రాంతంలో రాష్ట్రాభివృద్ధి గ్రామపరిశ్రమలోర్డు తృతీయ ప్రణాళిక కాలంలో ప్రారంభించ సంకల్పించిన కాటాబెల్లం పరిశ్రమకు ఇవ్వ సంకల్పించిన రూ-25 వేలతోపాటు అదనముగా రూ-1-89 లక్షలు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందన్నారు-

నాణ్యత గుర్తింపు విధానం క్రిందికి యింతవరకు యీ క్రింది 6 చేతివృత్తి పరిశ్రమలను తీసుకురావటం జరిగిందని వాటిలో హిమ్రూ; నిర్మల్; అర్టువేర్; హైద్రాబాదులోనిబిదిరీవేర్; నల్సాపూర్‌లోని కోర్టెట్ లేస్; ఏలూరులోని తివాచీల పరిశ్రమ చేరివున్నాయని ఆయన వివరించారు- హైద్రాబాదులోనిబిదిరీవేర్; కొండపల్లి నిర్మల్‌లకు చెందిన ఆటవస్తువుల పరిశ్రమలు; విశాఖపట్నం వరంగల్‌లలోని తివాచీ పరిశ్రమల నాణ్యత గుర్తింపు పథకం క్రిందికి తీసుకొచ్చే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వున్నదని లఘు పరిశ్రమల మంత్రి వెల్లడించారు- శ్రీ రాజమల్లు ప్రశ్నకుఆయన జవాబు చెబుతూ కృష్ణా జిల్లాలోని గండ్రాయ్ యిమప గనుల తవ్వకం పనిని కార్పొరేషన్ అమలుకు తీసుకొన్నదన్నారు- ఈ గనులలో 88,241 టన్నుల మడి యినుమునుగనులనుంచి తీయటం జరిగిందని దానిలో 22,864 టన్నులు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా యెగుమతి చేయటం జరిగిందని రాష్ట్రమంత్రి డా॥ ఎం-ఎస్- లక్ష్మీనర్సయ్య వివరించారు-

భారత భూతత్వ పరిశోధనశాఖ 1960-61లో కృష్ణాజిల్లానూజివీడులో జరిపిన గనుల పరిశోధనలో ఆ ప్రాంతంలో బొగ్గు లభించే అవకాశాలున్నట్లు గుర్తించటం జరిగిందని అదే సభ్యునికి ఆయన చెప్పారు- ఈగనులలో నిక్షిప్తమైవున్న బొగ్గుకు సంబంధించిన వివరాలు తెలియలేదని గనులలోని బొగ్గు ఆర్థికంగా వుపయోగపడేదిలేనిది తరువాత పరిశీలించబడుతుందని లఘు పరిశ్రమలమంత్రి పేర్కొన్నారు- గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం యీ విషయంలో భారత భూతత్వశాఖ అసిస్టెంట్ భూతత్వవేత్త నుంచి యీ అంశాలపై నివేదిక స్వీకరించిందని యిదే తాజా నివేదికని ఆయన చెప్పారు-

వివిధ ఖాదీ పరిశ్రమల సంస్థలలో గత సెప్టెంబరు 81 వాటిలో 5148మంది అంబర్ చరఖాపై నూలు తీయుటలో శిక్షణ పొందారని వీరి శిక్షణకొరకు మొత్తం రూ 884620లు ఖర్చు అయిందని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి తెలియచేశారు-

హార్సిలీ కొండలకు చెందిన పథకాలు

చిత్తూరుజిల్లా హార్సిలీ కొండలలో 150 లక్షల ఖర్చుతో ఒక "సెనెరేజి" స్కీము మంజూరు చేయబడిందని, అయితే దానిని యింకా అమలుకు తీసుకోలేదని మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీఅలపాటి వెంకటరామయ్య శ్రీ రాజగోపాల్ నాయుడుకు చెప్పారు-

హార్సిలీకొండలపై మంచినీటిపథకం కల్పించుటకై సిద్ధపరిచిన పథకమునకు చెందిన మొదటిదశ కార్యక్రమం రూ 3-89 లక్షల ఖర్చుతో పూర్తిచేయబడినదని దీని నిర్వహణ బాధ్యత పబ్లిక్ వర్క్సుశాఖకు ఒప్పగించబడిందన్నారాయన- ఈ పథకానికి చెందిన 2వదశ (నిర్మాణ) కార్యక్రమం అమలుకు రూ 4-64 లక్షలు ఖర్చుకాగలదని దీనినికూడ అమలుకు తీసుకోవడం జరిగిందని యిది 1963 డిసెంబరు ఆఖరుకు పూర్తి కాగలదని మున్సిపల్ వ్యవహారాల మంత్రి తెలియచేశారు-

రాష్ట్రంలో 2 ఫైలేరియా కంట్రోలు యూనిట్లు వున్నాయని వాటిలో ఒకటి తూర్పు గోదావరి జిల్లా మండపేటలోను మరొకటి నిజామాబాదు జిల్లా కామారెడ్డిలోను నెలకొల్పబడ్డాయని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ వైశివరామప్రసాదు ఒకప్రశ్నకు జవాబు చెప్పారు-

ప్రస్తుతం 682 ప్రసూతి శిశు ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ ఆధ్వర్యాన రాష్ట్రములో నిర్వహించబడుతున్నాయని శ్రీ లాపరి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి యీ మధ్య గవర్నర్ చే నామినేట్ చేయబడిన ప్రముఖ జర్నలిస్టు సయ్యద్ అహమదుల్లా ఖాదరి.

అస్తమించిన ఇద్దరు మహాపురుషుల జీవితాలు

మనకు మార్గదర్శకాలు కావాలని మంత్రి శ్రీ అలపాటి సంతాప ప్రకటన

హైదరాబాదు, జులై 2

రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్, రాజఋషి బాబు పురుషోత్తందాస్ టాండన్‌ల మృతికి తమ సంతాపాన్ని వ్యక్తము చేశారు.

"నిజంగా జులై 1వ తేదీ అఖిల భారతానికి ఒక దుర్దినము వంటిది.

ఒకటి రెండు గంటల వ్యవధిలో రెండు దుర్వార్తలను వినవలసి వచ్చినందుకు శాము శుద్ధులమయ్యామన్నారు పురుషోత్తమదాస్ టాండన్. అకలంక దేశభక్తుడు. స్వాతంత్ర్య పోరాటములో శాకలు తీసిన యోధుడని దేశదాస్య విముక్తి కోసము, 1921వ సంవత్సరములో నే న్యాయవాద వృత్తిని విసర్జించిన త్యాగధనుడని వారి అస్తమయము దేశానికి గొప్పలోటని అన్నారు-

డా॥ బి సి రాయ్‌ను గురించి మాట్లాడుతూ వారు స్వాతంత్ర్య సమరయోధాగ్రేసరుని, నిరంతర త్యాగశీలురని, నిరుపమానన బుద్ధి శాలురని శ్రీ వెంకట్రామయ్యగారు కీర్తించారు.

రమారమిగా నలభయి సంవత్సరాల పాటు శ్రీ రాయ్ రాష్ట్ర రాజకీయ రంగములో ప్రధానమైన పాత్రను వహించారు. బెంగాల్ ప్రజల దృష్టిలో వారు మకుటములేని మహారాజు వంటివారు తమ జన్మదినము రోజునే వారు మరణించడం, హృదయవిదారకంగా ఉంది.

గౌతమ బుద్ధుడు, వైశాఖపూర్ణిమనాడు జన్మించి, ఆనాడే మహాపరినిర్వాణం చెందారు. ఈరోజునఅటువంటిసంఘటనపునరావృత్తమయింది" అన్నారు వీరు.

"ఈనాడు మనబాధ్యత మరింతగా పెరిగింది వారు మనకు వదలి వెళ్ళిన పంథాలను పరిపోషించవలసి ఉంది. ఆ కార్యక్రమాలను, విజయవంతంచేయవలసిన అవశ్యకత కూడా దేశముమీద ఉంది. ఈమహాపురుషుల జీవితాలు మనకు మార్గదర్శకాలుగా వుండాలి. వారు పెట్టిన వరవడినే మనము ముందుకు తీసుకు వెళ్లాలి వారు లేనిలోటును మనముతీర్చలేము. కానీ, వారి ఆశలు, ఆశయాలు సఫలీకృతం చేయడానికి మనమందరము పూనుకొన్నవాడు వారిఋణంకొంత వరకైనా తీర్చుకొన్నవారమవుతాం" అన్నారు శ్రీ వెంకటరామయ్యగారు-

రాజకీయపార్టీల స్వేచ్ఛ కుద్దేశించినపాక్ బిల్లు

ఉన్నదున్నట్లు ఆమోదింపబడితే దేశవ్యాప్తఉద్యమం తప్పదట

కరాచి, జులై 2

మొన్న పాక్ నేషనల్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టబడిన రాజకీయ పార్టీల స్వేచ్ఛ బిల్లు వున్నదున్నట్లుగా ఆమోదింపబడినచో దేశ వ్యాప్త ప్రతిఘటనోద్యమం తప్పదని యిచటి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాజకీయ పార్టీల సభ్యత్వానికి అనర్హత నాపాదించు వాక్యాలను బిల్లు నుండితొలగించకున్నచో పెక్కుమంది రాజకీయ నాయకులు మరో 5 ఏండ్ల పాటు రాజకీయాలలో ప్రవేశించుటకు వీలే యుండదు.

మైసూర్ శాసనసభ

డాక్టర్ బి. సి. రాయ్, టాండన్‌లకు శ్రద్ధాంజలి

బెంగ్లూర్, జులై 2

మైసూర్ శాసనసభలో పురుషోత్తందాస్ టాండన్, డాక్టర్ బి.సి. రాయ్ మృతికి సంతాప సూచకంగా రెండు నిముషాల సేపు మౌనంపాటించబడి సమావేశం రేపటికి వాయిదా వేయబడింది. స్పీకర్ ఈ ఇద్దరు నాయకుల గుణగణాలను చేసిన త్యాగాలను ప్రస్తావించారు.

థాయిలాండ్‌లోని యు.ఎస్ నౌకాదళ సైనికులు

ఉపసంహరణకు ప్రసిడెంట్ కెన్నడీ ఉత్తర్వు

వాషింగ్‌టన్, జులై 2

ఆరు వారాల క్రితం థాయిలాండ్ రక్షణకై అదేశానికి పంపబడిన అమెరికా నౌకాదళ సైనికులు వేయిమందిని ఉపసంహరించుటకు ప్రెసిడెంట్ కెన్నడీ అనుమతించాడు.

లావోస్-థాయిలాండ్‌ల సరిహద్దు పరిస్థితి అభివృద్ధిచెందితే థాయిలాండ్‌లో గల అమెరికన్ సైనికులు మరికొందరు ఉపసంహరింపబడుతారని యునైటెడ్ స్టేట్సురక్షణశాఖ తెలుపుతున్నది థాయిలాండ్‌లో రెండు వేల యు.ఎస్. సైన్యం ఈనౌకాదళ సైనికులుగాక పూర్వంనుండేఉన్నారు థాయిలాండ్‌లో యు.ఎస్.బలం ఐదు వేల సైనికుల వరకుపెంచ ఇంతకు క్రితం నిర్ణయించబడి ఉండెను నేటి ప్రకటనలో యు. ఎస్. సాధారణ సైనికుల ప్రసక్తి ఏమీ చేయబడలేదు.

కామన్‌వెల్తు కొత్త వలస చట్టం

ముగ్గురు భారతీయులకు బ్రిటన్‌లో ప్రవేశం నిరాకరణ

లండన్, జులై 2

కామన్ వెల్తు క్రొత్తవలసచట్టాన్ని అనుసరించి నిన్న లండన్ విమానాశ్రయంలో బ్రిటన్‌లో ప్రవేశించకుండా నిరోధించబడిన పథ్నాలుగురిలో నల్గురు పాకిస్థానీలు ముగ్గురు భారతీయులు కలరు.

ఈ చట్టం నిన్న మధ్యరాత్రినుండి అమలులోనికి వచ్చింది. నిన్న మొత్తం 599 కామన్ వెల్తు పౌరులకు బ్రిటన్‌లో ప్రవేశం ఇవ్వబడింది.

జిల్లాపరిషత్తు భవన శంకుస్థాపన

వరంగల్‌లో

రాష్ట్రముఖ్యమంత్రిచే

వరంగల్, జులై 2

రాష్ట్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గతనెల 80 న యిక్కడ జిల్లాపరిషత్తు భవనానికి శంకుస్థాపన చేస్తూ గ్రామాలలో అమలుజరుగుతున్న అధికార వికేంద్రీకరణ విధానముపై ప్రజాస్వామ్య విజయము ఆధారపడి వున్నదని చెప్పారు. ఈ విషయములో రాష్ట్రము ముందడుగు వేసిందన్నారు. ప్రజాస్వామ్యం దేశములో వేళ్ళు పాతుకొని నిలవాలంటే పంచాయతీ రాజ్ తమకు లాభము చేకూర్చేదన్న విశ్వాసము కలిగి స్వీయబాధ్యతను ప్రతివ్యక్తి గుర్తించటమనవసరమని ఉద్బోధించారు.

మధ్యప్రదేశ్ శాసన సభ బాష్పాంజలి

డాక్టర్ రాయ్, టాండన్‌లకు

భోపాల్, జులై 2

పురుషోత్తమదాస్ టాండన్, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ మరణాల ప్రస్తావించిన పిదప మధ్యప్రదేశ్ శాసనసభ వారిపట్ల గౌరవ సూచకంగా నేడు వాయిదా వేయబడింది. భోపాల్‌లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సంతాప సూచకంగా మూసివేయబడినవి. రెండు రోజుల వరకు రాష్ట్ర ప్రభుత్వం సంతాపాన్ని పరిగణించుటకు ప్రకటన చేసింది.

మద్రాస్ శాసనసభ శ్రద్ధాంజలి

మద్రాస్, జులై 2

తీర్థపాదులు డాక్టర్ బి.సి. రాయ్ టాండన్‌లకు గౌరవ సూచకంగా మద్రాస్ శాసనసభ నేడు ఒక నిముషం మౌనాన్ని పాటించింది.

నేడు మద్రాస్ శాసనసభ సమావేశ ప్రారంభంలో స్పీకర్ శెల్లపాండియన్ ఈ ఇరువురు నాయకులు దేశానికి చేసిన సేవను వివరించి శ్రద్ధాంజలి సమర్పించారు. డాక్టర్ గొప్ప వైద్యుడు సమర్థుడగు పరిపాలకుడని అన్నారు. బాబూ టాండన్ నిష్కళంక దేశభక్తుడు నాయకుడు.

పాంజిమ్‌లో ప్రభుత్వ కార్యాలయాలు

రాయ్, టాండన్‌ల మృతికి సంతాప సూచనగా మూసివేత

పాంజిమ్, జులై 2

పాంజిమ్‌లో ప్రభుత్వ కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయం నేడు మూసివేయబడినవి. బాబు పురుషోత్తందాస్ టాండన్, డాక్టర్ బి.సి. రాయ్‌ల అస్తమయానికి సంతాపం ప్రకటించబడినది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాలపైత్రివర్ణ పతాకం అవనతం చేయబడింది.

భారతదేశ ఆర్థికాభ్యున్నతి

బ్రిటన్ సహాయం

లండన్, జులై 2

భారతదేశము పాటించిన ఆర్థికాభ్యున్నతి అభివృద్ధిలో బ్రిటను చేసిన సహాయమును వివరించే ప్రత్యేక ప్రదర్శనను లండనులో భారత ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తున్నది- వెస్టు మినిస్టర్ భవనములో యీ ప్రదర్శనకు జులై 9వ తేదీన లండనులోని భారత దేశ కొత్త హైకమీషనరు శ్రీ ఎమ్. పి- భాగ్లా ప్రారంభిస్తారు- ఇటీవల భారతదేశములో నిర్మించిన డామ్‌లూ, మిల్లులూ, కర్మాగారములను చూపించే 80 ఫొటోలనూ, చార్టులనూ చూపిస్తారు- ప్రదర్శనను బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు చూచి బ్రిటన్ చేస్తున్న సహాయమును గ్రహించే అవకాశము ఉంటుంది-

ఉగాండా రాజ్యాంగ సంస్కరణలు

లండన్, జులై 2

లండన్ మారల్ బరో భవనంలో జరుగుతున్న రాజ్యాంగ సంస్కరణల సమావేశం పూర్తి కావస్తున్నది. ఉగాండా స్వతంత్ర రాజ్యాంగముపై సమావేశంలో వివరంగా చర్చించినారు మొదట అనుకున్నట్టు అక్టోబరు 9వ తేదీననే ఉగాండాకు స్వాతంత్ర్యం లభించేఅవకాశంఉన్నది-"లాస్టు కౌంటిల్" తగాదాకూడా యీసమావేశం పూర్తిఅయ్యేలోగా పరిష్కారమయ్యే సూచన ఉన్నది-

ఢిల్లీ ఇంజనీరింగ్ కళాశాల

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రొఫెసర్‌గా బ్రిటిష్ నిపుణుడు

న్యూఢిల్లీ, జులై 2

ఢిల్లీ ఇంజనీరింగ్ సాంకేతిక కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా అయిదు సంవత్సరాలు పనిచేయడానికి బ్రిటిష్ నిపుణుడు శ్రీ నొలాన్ విలియమ్ పి ఉర్‌మూర్ వస్తున్నారు. వయస్సు 39 సంవత్సరాలు 1956 నుంచి లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పనిచేస్తున్నారు. అదే కళాశాలలో సర్ ఆల్‌ఫ్రెడ్ ఈగర్‌టన్‌కు పరిశోధనల సహాయోద్యోగిగా 1944 నుంచి పనిచేశారు.

భారతదేశములో ఉద్యోగ నియామకం చాలా సంతోషం కలిగిస్తున్నదన్నారు శ్రీ మూర్. ఢిల్లీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బాగాలు నేర్పుతూ పరిశోధన సౌకర్యాలను ఏర్పాటు చేసేవిషయంకూడా జరిగిస్తారు శ్రీ మూర్ దగ్గర చాలామంది భారతీయ విద్యార్థులు ఇదివరకు పనిచేసినారు. ఈ నియామకం ప్రత్యేకముగా సంతోషం కలుగించడానికిగల కారణాలలో అదికూడా ఒకటి-

బ్రిటన్ వాణిజ్యం

మెరుగైన సూచన

లండన్, జులై 2

ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లో బ్రిటన్ వాణిజ్యములో పౌ 8,10,00,000 ల మిగులు కనిపించినదని ఆర్థికశాఖ జూన్ 26 వ తేదీన ప్రకటించినది- 1960 ఆఖరు మూడు నెలల్లో తరుగుదల పౌ 90,00,000- మొదటి మూడు నెలల్లో తరుగుదల పౌ 4, 90,00,000 లు. 1959 తరువాత తరువాత బ్రిటన్ వాణిజ్యంలోమిగులు కనిపించడం ఇదే మొదటిసారి.

బ్రిటన్ బంగారము మారకానికి విలైన కరెన్సీ నిలవల విలువ యీ నాలుగు నెలల్లో పౌ 4,80,00,000లు పెరిగింది. విదేశాల స్టెర్లింగ్ నిలవల రూపంలో బ్రిటన్ అప్పు పౌ 19,60, 00,000 లు తగ్గినది.

బ్రిటన్ ప్రభుత్వ ఖర్చు పౌ1,10, 00,000 లు ఎక్కువరాగా పరోక్ష సంపాదన పౌ 4,40,00,000లు పెరిగినది.

మలయేసియా ఏర్పాటు

కబోల్డ్ సంఘం నివేదిక

లండన్, జులై 2

విస్తృత మలయేసియా ఏర్పాటు గురించిన కాబోల్డుసంఘం నివేదిక బ్రిటన్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డు మాక్మిలన్‌కు జూన్ 26 వ తేదీన అందినది- నివేదికప్రకారం మలయా సమాఖ్య ప్రధానమంత్రి శ్రీ తుంకూ అబ్దుల్ రహమాన్‌కు పంపించినారు- నివేదికలోని విశేషాంశాలను గురించి బ్రిటిష్ ప్రభుత్వముతో చర్చించేందుకు జులైలో లండన్‌కు వెళ్తారు మలయా ప్రధాని-

రాష్ట్ర శాసనసభలో 'నల్లుల'పై చర్చ!

నల్లులు ప్రజారోగ్యానికి భంగకరం కాదని మంత్రి సమాధానం

హైద్రాబాద్, జులై 2

నేడు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో నల్లుల చంపే పద్ధతులపై కొద్ది సేపు ఆకర్షకమైన చర్చనడిచింది. నల్లులపై డి- డి- టి- కొద్ది మోతాదులో చల్లితే నల్లులు చావవనరికదాపై పెచ్చు సంజీవినలె డి- డి- టి- వానిపై నడిచేస్తుందని శ్రీ వావిలాల (ఇం) అన్నారు.

మలేరియా సర్వెయిలెన్స్ కార్యక్రమము క్రింద ఇండ్లలో చల్లబడే డి- డి- టి- వల్ల నల్లులు చచ్చేబతుకు వివరీతముగా పెరుగుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా? అని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నించారు. ప్రభుత్వం నల్లులనిరోధానికి ఏంచర్యతీసుకుంటుందని అడిగారు.

వైద్య ఆరోగ్యశాఖలమంత్రి శ్రీ శివరామప్రసాద్ డి-డి-టి-కి నల్లులు పెరగడానికి ఏమీ సంబంధములేదని డి- డి- టి- వల్ల నల్లుల పాలిట శత్రువులగు కీటకజాలం నశించడమువల్ల అని తీవ్రముగా పెరిగినవేమోనని అందువల్ల ప్రభుత్వము ఎట్టిచర్య తీసుకోలేవడములేదని నల్లులు ప్రజారోగ్యానికి శత్రువులు కావని సమాధానమిచ్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం డి- డి- టి- లో కొద్దిగ ప్లిట్ కలిపి చల్లుతే నల్లుబు చస్తాయన్నారు.

ఆరోగ్యమంత్రి ఇళ్ళను ప్రజలు శుభ్రముగా ఉంచకుంటే నల్లులు వారిదరి చేరవన్నారు. పరుపులు దిండ్లను ఎండలో వేస్తే ఉన్న నల్లులు చావగలవని చెప్పారు-

శ్రీ లచ్చన్న నల్లుల హత మార్చడానికి ప్రత్యామ్నాయ సూచన చేయగా మంత్రిగారు నల్లుల సంహారానికి ప్రజలు ప్రభుత్వముపై ఆధారపడరాదని స్వంత ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు-

బొంబాయిలో కార్మికులపై లాఠీచార్జి

42 మంది కార్మికుల అరెస్టు

బొంబాయి, జులై 2

సముద్ర మార్గాన తీసుకొనివచ్చిన బొగ్గును బొంబాయి పారిశ్రామిక కేంద్రంలో దింపే విషయమై ఉత్పన్నమైన పేచీలో కార్మికులను చెదరకొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. కార్మికులు రాళ్ళు రువ్వడంవల్ల ఒక పోలీసు ఆఫీసర్ పడుగురు కానిస్టేబుల్‌లు గాయపడినారని పోలీసు వర్గాలు తెలిపిస్తున్నాయి. పోలీసు ఆఫీసర్‌కు ఒక కానిస్టేబుల్‌కు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈసందర్భంగా 42 కార్మికులు అరెస్టు చేయబడినారు-

చైనా వాయుసరిధి ఉల్లంఘన

భారతదేశంపై పెకింగ్ ఆరోపణ

హాంకాంగ్, జులై 2

చైనా వాయుసరిధిలోనికి కొట్టుకొనిరావడాన్ని వెంటనే మానాలని భారతదేశాన్ని చైనా ప్రభుత్వము కోరినటుంనవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఇండియా-చైనా సరిహద్దు పశ్చిమభాగములో ఒక్కమేనెలలోనే భారత విమానాలు 59 మార్లు చైనా వాయు సరిధిని ఉల్లంఘించాయని ఈ వార్తా సంస్థ తెలుపుతున్నది. భారత వైమానికులు భూమి పైన అకాశమార్గాన విమానాలు ఈ ఉల్లంఘనల కళంకిత కటుగా జరిపాయట.

గుమ్మడి

తన నటజీవితంలో మరొక ఉన్నత శిఖరాన్ని అధిరోహించిన గొప్పచిత్రం. తమ్ముణ్ణి చదువుకోసం తన సంపాదన నంతటినీ వెచ్చించిన శ్రామికుడుగా, అతని భవిష్యత్తుకోసం తన జీవితాన్నే త్యాగంచేసిన అన్నగా శ్రీ గుమ్మడి నటన మరపురానిది. తను మేలు చేసినవారే; తనకు, తన కుటుంబానికి ద్రోహం చేయనెంచినా కోపగించని ఉత్తముడుగా ఆయన నటనా ప్రతిభను

నవశక్తి ఫిలిమ్స్ వారి "కలిమి లేములు" లో చూడండి!

సాగర్ ఆటలు: 2-30, 6-00 9-30

అజంతా ఆటలు: 3-00, 6-30, 9-30

ప్యాలెస్‌లో 6-7-62 ఉ॥ 11-45 గం.కు గొప్ప విడుదల

మరువరాని మహత్తర కథావస్తువు. ఇంపైన సంగీతము, నటీనటుల నటన మిమ్ముల ఆనందపరచును.

ఎమ్. ఎమ్. పిక్చర్స్

అప్పగింతలు (తెలుగు)

తా: జమున, జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, రాజసులోచన.

దర్శకత్వం: మధుసూదన్‌రావు.

ప్యాలెస్- హైద్రాబాద్ ప్యారడైజ్- సికింద్రాబాద్

—ఈ స్టిండియా విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M.A. for the Golkonda Publaciton Ltd Golkonda Printing Press Hyderabad (A.p)